Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040
ANDHRA PRADESH, INDIA.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 8,9 | ఎడిటర్ : **వై.కనకరాజు** | 2010 డిసెంబర్ 1-31 | పేజీలు : 16 | వెల : 10/-


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




ప్రియమైన దేవుని వారలారా ! ప్రపంచ చరిత్రలో ప్రభువైన యేసుక్రీస్తు జననం , జీవనం , మరణం , పునరుత్థానం సంచలనాలే. నేడు శకపురుషుడు ఆనాడు పసిబాలుడైన యేసుక్రీస్తే మనందరి పరలోకపు తండ్రియైన దేవుని ముద్దుబిడ్డ. ఆయన క్రైస్తవ, క్రైస్తవేతరులను తన క్రీస్తు శకం ద్వారా శాసిస్తున్న దేవుని జనితైక కుమారుడు లేక అద్వితీయ కుమారుడు. ఆనాడు క్రీస్తు పుట్టుక అప్పటి తరం వారికి ఆశ్చర్యం కలిగించినట్లు, పాలకుల్ని గలిబిలికి లోనుచేసినట్లు బైబిలునందు చూస్తాం. నేటికిని క్రైస్తవలోకంలో ఒక తెగవారు ఆయనను బాలయేసుగానే గుర్తించుట లోక విధితము.. అది కడు శోచనీయం. క్రైస్తవుల్లో అత్యధికులకు ఈ విషయం బాధాకరంగా కన్పిస్తుంది.. అన్పిస్తుంది. బాలయేసుగా గుర్తిస్తూ ప్రభువును కొల్చువారు బైబిలును సంపూర్ణంగా ధ్యానించవలసిన అవసరత ఎంతైనా ఉంది. ఆయన దేవుని ముద్దుబిడ్డగా లోకంలో జన్మించింది పెద్దైన తర్వాత చిందించవలసిన పరిశుద్ధ రక్తం కొరకే. ఆ రక్తమే మానవుల పాపపరిహారం కొర్కై చిందించబడిన పరిశుద్ధ రక్తమని తెలియని క్రైస్తవులుండరు. కాబట్టి ఆయన బాలయేసుగా చేయని కార్యం యూదుల ఆచార నియమం ప్రకారం తన యవ్వన కాలమందు అనగా 30 సంవత్సరముల నిండిన తర్వాత చేసారని, లోకానికి విముక్తి కలిగించారని లేఖనాలను బట్టి చెప్తుంటాం. యవ్వన ప్రాయంలో యేసు చేసిన కార్యాలే నేడు లోకాన ఘనంగా ప్రకటింపబడుతున్నాయి. అందును బట్టియైనా బాలయేసునే నేటికిని కొలుచువారు ఆలోచించాలి. యేసు పుట్టిన దగ్గరనుండి మరణాన్ని జయించి తిరిగి లేచి చేసిన కార్యాలవరకును క్రైస్తవులందరూ ఘనపరుస్తూ ప్రకటించవలసినదే. బాలుడైన యేసునే కొలుస్తామనిగాని, యవ్వనస్థుడైన యేసు చేసిన క్రియల్నే తెలియజేస్తామని గాని, విభజించి బోధించువారెవరైనా లేఖనాల పట్ల అవగాహన లేనివారే. దేవుని ముద్దుబిడ్డగా యేసు లోకంలో జన్మించగానే జరిగిన కార్యాలను వివేచిస్తూ సాగుదాం...యేసు పుట్టుకకు ముందే దేవదూత మరియతో భయపడకుము దేవుని వలన నీవు కృప పొందితివి. 'ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అనుపేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును.'

2లో..

## విపక్షాలను నమ్మొద్దన్న సియం



రైతులను అడ్డం పెట్టుకొని విపక్షాలు రాజకీయం చేస్తున్నాయని సియం అన్నారు. వారిని ఏమాత్రం నమ్మొద్దని విమర్శించారు. ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగండని రైతులను కోరారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని తాను వ్రాసిన బహిరంగ లేఖలో చెప్పారు. అధిష్టానంతో మాట్లాడి చర్యలు తీసుకొంటామన్నారు. రైతులంటే సోనియాగాంధీకి, ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఎనలేని అభిమానమని వారికి తప్పక సాయం చేస్తామని భరోసానిచ్చారు.

**లోకోక్తి :** మనకోసం మనం చేసేది మనతోనే అంతరించిపోతుంది.పరులకోసం చేసింది శాశ్వతంగా నిలుస్తుంది.


బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

## విశాఖలో జగన్ ఓదార్పు యాత్ర



విశాఖలో నూతన సంవత్సర ప్రారంభంలో జగన్ ఓదార్పు యాత్రను నిర్వహించనున్నారు. అందుకు కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకుల మద్దతుంది. కాంగ్రెస్ కేడర్‌లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకుల్లో కొందరు తమ మద్దతు జగన్‌కేనని బహిరంగంగానే చెపుతున్నారు. విశాఖలో ఓదార్పుయాత్ర ఫలితం ఎలా ఉంటుందోనని కాంగ్రెస్ శ్రేణుల్లో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. చూడాలి మరి, భవిష్యత్తులో జగన్ కార్యాచరణ ఎలా ఉంటుందో!

## దీక్షలో బాబు



రైతులకు కలిగిన నష్టాన్ని ప్రభుత్వం సంపూర్ణంగా భరించాలని ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నిరాహార దీక్ష ప్రారంభించారు. ప్రస్తుతం ఇచ్చిన పేకేజీ చాలదని తెదేపా వర్గాలంటున్నాయి. అంతకుమించి ఇచ్చేది లేదని ప్రభుత్వం ప్రకటించింది. ప్రతిపక్ష, పాలక పక్ష వైఖరులవల్ల రైతులు మేలు పొందితే చాలు.










★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటి పేజీ తరువాయి...)*

పై లేఖనం యేసు జననానికి ముందే తల్లియైన మరియకు దేవుడు తనదూత ద్వారా తెలియజేసినట్లు లూకా సువార్త 1 అధ్యాయం 30 నుండి 32 వ వచనాల వరకు చూస్తాం. అంతటి ఆధిక్యత కన్నెవయసునందే పొంది దేవుని సంకల్పాన్ని మానవుల పట్ల నెరవేర్చిన మరియ ఎంతటి ధన్యురాలోకదా. అట్టి ధన్యత ఈ లోకంలో ఆమెకు మాత్రమే దక్కినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. ఇది చరిత్ర సత్యంగా గుర్తించబడుతోంది. **యేసుక్రీస్తు లేని చరిత్రను వ్రాయుట ఎవ్వరి తరం ఆలోచించండి.** అలా ఎవరైనా వ్రాయుటకు పూనుకొన్నా అది తలాతోకా లేని చరిత్రగానే లోకంలో గుర్తించబడుతుందని విజ్ఞులైన వారి అభిప్రాయం. ఆలోచిస్తే ఆ మాట సత్యదూరంకానేకాదు అన్పిస్తుంది. ఆనాడు మరియకు జన్మించిన ఆ ముద్దబిడ్డను గూర్చి దూత ఇంకనూ తెలియజేస్తూ...

★ **పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును. గనుక పుట్టబోవు శిశువు 'పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును'.**

నిజమేకదా! నాటినుండి నేటివరకే కాదు మరేనాటికైనా ఆయన దేవుని అద్వితీయ కుమారునిగానే లోకాన గుర్తించబడతారని క్రైస్తవులు తలంచుట తప్పుకాదు. మరియ బంధువురాలగు ఎలీసబెతు అను అమెకును గర్భము కలిగి ఉండగా ఒకనాడు మరియ ఆమెను దర్శించుటకు వెళ్ళెను.

★ **ఎలీసబెతు మరియ యొక్క వందన వచనము వినగానే ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను... ఇదిగో నీ శుభవచనము నా చెవినిపడగానే నా గర్భములోని శిశువు 'ఆనందముతో' గంతులు వేసెను.**

పై వచనాల్లో మనకొక ఆశ్చర్యకర సంగతి ఆలోచిస్తే అవగతమవుతుంది. అదేదనగా **బిడ్డ కదలికలేవైనా తల్లి గుర్తించగలుగుట సహజమే. కాని ఆ బిడ్డ ఆనందంతో గెంతులు వేసిందా లేక విషాదంతో గెంతులు వేసిందా అని ఏ తల్లియు చెప్పలేదు.** బైబిల్లో నాడే ఆ విధంగా వ్రాయబడింది. అది ఇప్పటి మనతరం వారికి అమితాశ్చర్యం కలిగించాలి. గర్భస్థ శిశువుకు సుఖదు:ఖాల హావభావా లుంటాయని నేడున్న టెక్నాలజీ కనిపెట్టకపోతే మనకి ఇప్పటికిని ఈ విషయం తెలియకపోవును. కానీ బైబిలునందు ఆనాడే గర్భస్థ శిశువు ఆనందంతో గెంతులు వేసిందని వ్రాయబడింది. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నాం. గర్భస్థ శిశువు సంగతి సర్వోన్నతుడైన దేవుడికి తెలుస్తుందని ఆస్తికులెవరైనా నమ్ముతారు. కాబట్టి దేవునికి తెలిసిన సంగతే తన కిష్టులైన ప్రవక్తలచే నాడలా వ్రాయించారు. అదే నేడు బైబిల్లో మనం చదువుతున్నాము. అందును బట్టి బైబిలు దేవుని ప్రేరణచే వ్రాయబడిన దైవ గ్రంథమని నమ్ముట ఆశీర్వాదకారణం కాగలదు. ఇటువంటి వెన్నో శాస్త్రీయ ఆధారాలను బైబిలుతో సరిపోలుస్తూ ఎందరో బైబిలు పండితులు లోకాన ప్రకటిస్తున్నారు.

అనాడు జరిగిన మరియొక సంఘటన....

★ **ఆ దినములలో సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని కైసరౌగుస్తు వలన ఆజ్ఞ ఆయెను..... జరిగిన మొదటి ప్రజాసంఖ్య.**

ఆనాటి జనాభా లెక్కలు ఎంతో సత్యమైనవని చరిత్రకారులు అభిప్రాయబడుతున్నారు. జనాభా లెక్కలన్నవి ఏనాటినుండో కలవని బైబిలు చెప్తూ చరిత్రను ప్రకటిస్తుంది. దాన్నిబట్టైనా బైబిలును నమ్మాలిగా! ఇలా ఆలోచిస్తే అటువంటివెన్నో సంగతులు మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని 'ముద్దు బిడ్డ'గా లోకాన జన్మించునపుడు జరిగినట్లు కనబడ్తాయి. వాటినీ చూద్దాం...

★ **ఆదేశములో కొందరు గొర్రెల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా.... దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు.**

పై లేఖనం ఆయనను క్రీస్తుగా అనగా అభిషిక్తునిగా తెలియజేస్తుంది. ఆయన పుట్టిన తోడనే అభిషేకించ బడినవారు. దేవుని కార్యాలు సంపూర్ణంగా నెరవేర్చుటకు దేవునిచే అభిషేకించబడి దైవ కుమారునిగా ఈ లోకానికి వచ్చినారన్న సత్యాన్ని తెలియజేస్తుంది ఆ వాక్యం. ఈ విషయం లూకా సువార్త రెండవ అధ్యాయం 8 మరియు 11 వచనాల్లో చూస్తాం. దేవుని 'ముద్దుబిడ్డ'ను గూర్చి పరలోక సైన్యము...

★ **సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనందరికి భూమిమీద సమాధానమును కలుగు గాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను.**

దేవుని దూతతో సహా పరలోక సైన్యమంతయు లోకానికి పై వాక్య భావాన్ని సంతోషంతో తెలియజేసారు. ఆయనవల్లే ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగుతుందని ప్రకటించబడింది. ఆనాడు అటువంటి వాగ్దానం పొంది నేడు ఆయన వారుగా పిలువబడుతున్న క్రైస్తవులెందరో భూమిపై సమాధానంతో జీవిస్తున్నారు. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చియు ఆయన వలన మనుష్యులకు కలుగు 'రక్షణ' గూర్చియు ప్రకటిస్తున్నారు. ఆయనను నమ్మి అనుసరించువారికి సమాధానమును వస్తుందంటే కారణం ఆయన సమాధాన కర్తయగు అధిపతి. ఈ విషయాన్ని యేసు పుట్టుకకు సుమారు 750 సం॥లకు పూర్వమే దేవుని ప్రవక్తయైన యెషయా ద్వారా లోకానికి దేవుడు తెలియజేసారు. పుట్టిన తర్వాత తన దూతనంపి లోకానికి సమాధానము ఆయనే ఇవ్వగలరని ప్రత్యక్షపరిచిందీ దేవుడే. యేసు జన్మించిన ఎనిమిదవ రోజునే భూమిపై సమాధానం పొందిన తొలిమానవుడు సుమెయోను. ఆనాటినుండి మొదలైన సమాధానమిచ్చు ప్రక్రియ నేటివరకే కాదుగాని యుగాంతం వరకు అప్రతిహతంగా కొనసాగుతుందని క్రైస్తవులు నమ్ముతూ ప్రకటిస్తున్నారు.

★ **యెరూషలేమునందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను. అతడు నీతిమంతుడును భక్తిపరుడునైయుండి ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టువాడు. పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను. అతడు 'ప్రభువుయొక్క క్రీస్తుని' చూడక మునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడి యుండెను; ఆత్మవశుడై అతడు దేవాలయములోకి వచ్చెను... తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోకి తీసికొని వచ్చినప్పుడు అతడు తన చేతులలో ఆయనను ఎత్తికొని దేవుని స్తుతించుచు ఇట్లనెను – నాథా యిప్పుడు నీ మాట చొప్పున "సమాధానముతో" నీ దాసుని పోనిచ్చుచున్నావు.**

శిశువైన యేసు లోకాన అవతరించుటకు గల కారణం సుమెయోనను ఆ మనుష్యునిచే దేవుడు బయల్పరచాడు. ఆ కారణమేమిటో కూడా చూద్దాం.

★ **అన్యజనులకు నిన్ను** (దేవునిని) **బయలుపరుచుటకు 'వెలుగుగాను' నీ ప్రజలైన ఇశ్రాయేలుకు 'మహిమగాను' నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని.**

ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో ఆనాడు వ్రాయబడిన ఆ లేఖనం ఎంతగా నెరవేరిందో నేడు 'మనకన్నులకు' సుస్పష్టంగా కనబడుతుంది. లేఖనం ప్రకారం నేడు ఎందరో దుర్మార్గులు, ఫ్యాక్షనిస్టులు, హంతకులు, మరనేక రకాల నేరగాళ్లే గాక కష్టాలు, కన్నీళ్ళతో బ్రతికిన వాళ్లెందరో ప్రభువైన యేసుక్రీస్తుని నమ్మి, ఆయన మార్గాన్ని అనుసరిస్తూ లోకాన శాంతికాముకులుగాను, ఆయనిచ్చు సమాధానంతోను జీవిస్తున్నట్లు కనబడనిదెవ్వరికి? ఆలోచించండి!

మానవ మనసుల్ని అత్యధికంగా ప్రభావితం చేసి తనవైపు మరల్చుకొన్న మహావ్యక్తి.. దేవుని శక్తి యేసుక్రీస్తు. ఈ విషయాన్నే క్రైస్తవులు లోకానికి సువార్తగా తెలియజేస్తుంటారు.

ఆ రక్షణ సువార్త విన్నవారనేకులు క్రీస్తువారుగా మారుతున్నారు. తమ బ్రతుకులను చక్కదిద్దుకొనుటకు తమ హృదయాలను క్రీస్తుకు అంకితం చేస్తున్నారు. తమ మనస్సులను మార్చి సంతోష సమాధానాలను అనుగ్రహించిన యేసుక్రీస్తును ఆనందంతో మరి ఘనంగా ప్రకటిస్తున్నారు. అనేకులను ఆలోచింపజేస్తున్నారు.

దేవుని 'ముద్దుబిడ్డ'గా జన్మించిన యేసుని అప్పటి దినాల్లోనే దేవుడు మరనేక రకాలుగా ఘనపరిచి లోకం తెలుసుకొనుటకు వ్రాయించి ఉంచారు. ఆ రచనలే నేడు బైబిల్ రూపాన ప్రతి క్రైస్తవుని దగ్గర కనబడుతున్నాయి. యేసు జన్మించిన దేశానికి తూర్పుదేశాన ఉన్న జ్ఞానులు ఆయన గుర్తెరిగి, ఆయనను చూచుటకు వచ్చారని వ్రాయబడింది. వారు ఈ లోకపు జ్ఞానులు. యేసుక్రీస్తు దేవుని జ్ఞానమై యున్నారు. వారు ఈ లోకపు జ్ఞానులు కాబట్టే... యూదుల రాజు పుట్టాడని గ్రహించి యెరూషలేముకు వచ్చి...

★ **యూదులరాజుగా పుట్టినవాడెక్కడున్నాడు? తూర్పు దిక్కున మేము 'ఆయన నక్షత్రము చూచి' ఆయనను పూజింపవచ్చితిమని చెప్పిరి.**

ప్రియులారా జ్ఞానులు నక్షత్ర రాశులను అంచనా అయితే వేయగలిగారు గాని ఆయన ఎక్కడ పుట్టారో, ఎప్పుడు పుడతారోయని కచ్చితంగా తెలుసు కోలేకపోయారు. రాజుగా పుడ్తాడని మాత్రం గుర్తించ గలిగారు. రాజు ఎవరైనా రాజమహల్లోనే పుడ్తారనే అమాయకపు ఆలోచనతో రాజు వద్దకు వెళ్లి అడిగారు. **ఈ లోకజ్ఞానులు దేవుని సృష్టియైన నక్షత్రం సంగతి వివేచించగలిగారే గానీ సృష్టికర్తయైన దేవుని సంగతి వివేచించుటలో విఫలమైపోయినట్లు లేఖనాలు చెప్తున్నాయి.** నిజమే కదా నేడు కూడా లోకాన ఆలాగుననే జరుగుతోంది. తుపాను హెచ్చరికలు, సునామీ హెచ్చరికలు, భూకంప సూచనలు, అగ్నిపర్వతాలు ఎగజిమ్ముటను వివేచిస్తూ జాగ్రత్తలు ప్రకటించుట చూస్తున్నాం. భవిష్యత్తు చెబుతామంటూ ఏవేవో చెప్పుకుంటూ తమ పబ్బం గడుపుకొనేవారిని మనమెరుగుదుము. సృష్టికి మూలమైన సృష్టికర్తను గూర్చి అత్యధికులు ఆలోచించినట్లు కనబడలేదన్నది సత్యదూరం కాదు. ఇటువంటి విషయాల్లో అనేకులు రాబోవు వాటిని ఎరుగుటకే అధికంగా ఆలోచిస్తారే గాని మూలాన్ని కచ్చితంగా అంచనా వేయకపోవుట నేడు మనం చూస్తున్నాం. ఆనాటి జ్ఞానులు కూడా రాజు పుట్టాడని నక్షత్రాన్ని బట్టి లెక్కలు గట్టారు. రాజులెవరైనా రాజమందిరాల్లోనే పుడ్తారనే అతి సామాన్యమైన ఆలోచనతో వెళ్లి రాజునడిగారు. యేసుపుట్టిన తరువాత జ్ఞానులు వచ్చి రాజునడిగిన వెంటనే రాజుతో పాటు యెరూషలేము వాసులందరును కలవరపడినట్లు లేఖనాల్లో చూస్తాం. రాజైన హేరోదు ప్రధాన యాజకులను, శాస్త్రులను పిలిచి క్రీస్తు అనబడిన యేసు ఎక్కడ పుట్టునని అడిగెను. ఆలాగునే జ్ఞానులను పిలిచి నక్షత్రం వారికి కనబడిన సమయం ఖచ్చితంగా తెలిసికొనెను. రాజైన హేరోదు తన రాజ్యాధికారం పోతుందేమోనని భయపడినట్లు మనం గ్రహించవచ్చు. ఎందుకంటే పుట్టిన శిశువు యూదుల రాజుగా పిలువబడ్డారు. యేసు పుట్టుకను గూర్చి ఇలా మనం ఆలోచిస్తున్న కొలదీ అనేక సంగతులు తెలుస్తుంటాయి. అందుకు దైవ జ్ఞానం గల బైబిలును నిత్యము పరిశోధించాలి.. ధ్యానించాలి. అట్టివారిని దేవుడు మహిమ పరుస్తు ఘనపరుస్తారు. అట్టి ఘనతకు పాత్రులవలంటే నిత్యం బైబిలు చదివి గ్రహించుట తప్పనిసరి. **మహా ఘనుడైన దేవుని సమస్థలోకంలోనున్న అందరికి సులువుగా తెలియజేయుటే బైబిలు ఘనత.** బైబిలును చదువుట చదువకపోవుట మీ ఇష్టం. ఇంకను కొన్ని సంగతులు చూస్తూ సాగుదాం. దేవుని 'ముద్దుబిడ్డ' 'పశువులపాక'లో పుట్టినట్లు అత్యధికులు నేటివరకు బోధిస్తూనే ఉన్నారు. లేఖనాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఆయన 'పశువుల పాక'లోపుట్టినట్లు కనబడదు.

*(మిగతా 10లో...)*

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

Sahithi Jewellers


BODWIN COMPLEX, SHOP NO. : 6

D.NO. : 25-8-270, NEAR READING ROOM,

VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





సంపుటి: 5 సంచిక: 8,9 1-31 డిసెంబర్, 2010

★ ★ ★

# ఇంతేనా..?!

లోకంలో కోట్లాదిమంది పుట్టారు... గిట్టారు. అలా పుడుతూనే ఉంటారు. గిడుతూనే ఉంటారు. లోకాంతం వరకు ఇది జరుగుతూనే ఉంటుందన్నది అందరూ ఎరిగిందే. ఓ ప్రాంతం నుంచి రాష్ట్రం, రాష్ట్రంనుంచి దేశం, దేశం నుంచి ప్రపంచవ్యాప్తంగా పుట్టి గిట్టిన వారిలో ఠక్కున గుర్తొచ్చే పేర్లు కొన్ని మాత్రమే! గుర్తు చేసుకుంటూపోతే మరికొందరి పేర్లు జ్ఞాపకానికి వస్తాయి. వాటిలో లోకానికి మంచి చేసిన వారినే గౌరవిస్తాం. చెడుచేసిన వారిని గౌరవించం కానీ బుద్ధి కలిగి మసలుకొనేందుకు వారిని గుర్తుచేస్తుంటాం. వారిలా జీవించరాదన్న చర్చలూ జరుపుతుంటాం. ఆయా కాలాల్లో పుట్టిగిట్టిన అనేకులను గురించి అనేక విధాలుగా జ్ఞప్తికి తెస్తూ ... చర్చిస్తూ... వారిని ఎందరికో మాదిరిగా చూపుతూ జీవించి 'పోతున్న' వారే ఎక్కువన్నది కాదనలేని నిజం! ఇంతేనా...?! జీవితానికి అర్థం? అదే ఈ జీవితానికి పరమార్థమా? ఆలోచించాలి. లోకంలో జీవించి ఉన్నప్పుడే మనమేదైనా చేయగలం. చేసేసమయంలో వృథా చర్చలతో కాలయాపన చేస్తే ఎవరికేం లాభం? ఎవరిని గూర్చో చర్చించుకుంటూనే 'పోతే' ఏం లాభం? లోకంలో పుట్టిన ప్రతీవారూ తమ భవిష్యత్తులో ఓ చర్చకు లేక ఓ మాదిరికర జీవితానికి ప్రతీకగా నిలవాలన్నది గుర్తించాలి. ఆచరణలో ఇది పెద్ద విషయమేం కాదు. కష్టం అంతకంటే కాదు. అందుకు చేయాలనుకున్న పనిని వాయిదా వేయక... వివేచిస్తూ ఓ అడుగు ముందుకేస్తూ చేయడమే. మిగతా అడుగులకు మార్గాలవే తెరుచుకుంటాయి. ఇది ప్రసిద్ధి చెందిన వారి జీవితాల్లో జరిగిందే సుమా! ప్రయత్నిస్తే అందరిలోనూ జరగక తప్పదు. రాబోవు తరానికి మన జీవితాలే మార్గాలు చూపాలి. ఆ మార్గం సులువైనదై... మేలైనదై ఉండాలన్నది గమనార్హం.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

(సంతకం) వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 80

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



- వై.ఎల్. రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

మనిషి జీవితంలో ప్రతీ క్షణం, ప్రతీ అణువు తిరిగిరానివే. మనిషి జీవితంలో కాలానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అలాగే మనిషి శరీరంలో ఉన్న ప్రతి కణముకు అంతే ప్రాముఖ్యత ఉంది. కాలాన్ని ఎలాగైతే వెనుకకు తీసుకురాలేమో మనిషి శరీరం కోల్పోయిన ప్రతీ కణాన్ని వెనుకకు తీసుకురాలేరు. అవయవాలనైతే అమర్చగలరు. మనిషి శరీరంలో రోజుకు కొన్ని కోట్ల కణాలు జన్మిస్తూ మరణిస్తున్నాయి. వీటిని ఎలా తీసుకువస్తారు? మన శరీరంలో రోజుకు ఇన్ని వేల కణాలకు జరామరణాలు సంభవిస్తున్నాయని మనకే తెలియదు! పరిశోధకులకు తెలిపితే తెలుసుకుంటున్నాం. మనుష్యులకు విజ్ఞానం పెరుగుతున్న కొలదీ శరీరంపై పరిశోధనలు జరిగిస్తూనే ఉన్నారు. వారు తమ పరిశోధనల్లో శరీరంపై పూర్తిగా ఓ ధృవీకరణకు రాకపోవుటను బట్టి చూస్తుంటే మనిషి శరీరం ఎంత అద్భుతమైనదో ఇట్టే తెలుస్తుంది. ఇప్పటికే కాదుగాని మరెప్పటికీ మనిషి శరీరాన్ని గూర్చి ఎవరూ పూర్తిగా ఓ ధృవీకరణకు రాలేరని బైబిలు భాష్యం చెబుతుంది. **ఎందుకంటే మానవ శరీర నిర్మాణం దేవుడు చేసిన గొప్ప కార్యం.** అంతేకాకుండా మనిషి జీవితంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇలా ప్రతి విషయమూ ఓ అద్భుతవే. అందులో గతించిన దేన్నీ తిరిగి తీసుకురాలేము. యవ్వనాన్ని జీవించినంతకాలం అనుభవించాలని ఎందరో ప్రయత్నిస్తూనే ఉన్నారు. అందులో సఫలీకృతులు కాలేకున్నారు. అలా ప్రయత్నించుటకు వారి స్వార్థబుద్ధియే కారణమని భావించొచ్చు. అందుకు అట్టివారు డబ్బును ఆధారం చేసుకొని ఎన్నో పరిశోధనలు చేయించారేగాని విజయం సాధించలేకపోయారు. ఎవరైనా చివరకు మరణిస్తారే గాని జీవితంలో వెనుకకు మరలిపోవుట అసాధ్యం. అది తెలియక ప్రయత్నించినవారెందరో వారి యవ్వనాన్ని తిరిగి పొందలేకపోయారు. దేవుడు అందరికీ సమానంగా ఇచ్చినది మనిషి జీవనం. అందరికీ ఒకేలా ఉంటుంది. బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇవన్నీ ప్రతి మనిషి జీవితంలో జరుగుతున్నాయి. దానిని అనుభవించక శాశ్వత కాలం యవ్వనాన్ని అనుభవించాలన్న కోరిక దురాలోచనతో కూడిన దుష్క్రియే సుమా! సుఖదు:ఖాలను అనుభవించాలని మనిషి శరీరంలో వాటిని దేవుడు పెడితే, దానిని అదిగమించాలని చేస్తున్న ప్రయత్నాలు తుదకు వారికే వ్యసనమవుట ఖాయం. అలా వృథాచేసే కాలాన్ని దేవుని ఎరుగుటకు, దేవునిలో ఎదుగుటకు ఉపయోగించకపోవుట ఎంతో బాధాకరం. దేవుని తెలుసుకోకుండా జీవితాన్ని ముగించుకొనుట మానవ జన్మకు సార్థకతను చేకూర్చదన్న ఆధ్యాత్మికుల మాటలు ఆచరించదగినవే సుమా! దేవునిలో ఉండి ఆయన క్రియలను అర్థంచేసుకోని అనేకులు సృష్టికి భిన్నంగా ప్రవర్తిస్తుంటారు. విజ్ఞాన ప్రపంచంలో మనిషి అభివృద్ధి చెందుతున్నాడని అనుకుంటున్నారే గాని దేవుని జ్ఞానంతో సరిపోలిస్తే అజ్ఞానులుగా కనబడతారని ఎరుగకున్నారు. దాన్ని ఎరిగేవారే దేవునికి చేరువౌతారన్నది దేవుని లేఖనం. యేసుక్రీస్తు జీవించిన కాలంలో శాస్త్రులు, పరిశయ్యులు, యాజకులు అలా అనేకులు ఉన్నారు. ఎందరున్నను ఇప్పటికీ క్రైస్తవులమైన మనం నోరార ఉచ్ఛరించే పేరు యేసుక్రీస్తే గాని మరేఒక్కరి పేరు కూడా ఉచ్ఛరించం. యేసుక్రీస్తు దేవుని జ్ఞానాన్ని, ప్రేమను, దేవుని ఉన్నతత్వాన్ని ప్రకటించారే గాని మనుష్యుల విజ్ఞానంలో ఎదిగి దానికోసం తన జీవితాన్ని అర్పించలేదన్నది గమనార్హం. ఇప్పుడు చెప్పండి! యేసుక్రీస్తు గొప్పవారా? ప్రభువుతో పాటు సమకాలీనులై ఉన్నవారు గొప్పవారా? క్రీస్తును మాదిరిగా తీసుకుంటున్న ఇప్పటి క్రైస్తవుల జీవితాలు అలా లేవేందుకు? యేసుక్రీస్తు వలే క్రైస్తవులు కూడా వారి భావితరాలకు మాదిగా ఉండాలి కదా. ఉంటున్నారా? అంటే అత్యధికశాతం లేరనే చెప్పాలి. దేవునిలో ఎదగాలని వారిని తన మార్గంలోకి తీసుకువస్తే వారు మాత్రం లోకంలో ఎదుగుటకు ఉత్సుకత చూపుట, వెంపర్లాడుట ఎంత విడ్డూరం. దేవుడు చూస్తూ ఊరుకోరు సుమా! లెక్క అడిగే సమయం ఆయన చేతిలోనే ఉంది. అది గ్రహించి దేవునిలో ఎదుగుటకు వేగిరపడాలి. లేకుంటే ముగింపు జీవితం అతి భయంకరంగా ఉంటుంది. ప్రారంభంలో ఎంత బాగున్నా ముగింపులో పాడైపోతే అది వారి జీవిత గమనాన్నే మార్చి తదుపరి జీవనాన్నే హరిస్తుంది. అందువల్ల ముగింపులో కూడా బాగుండాలంటే అది దేవుని మార్గంలోనే సాధ్యం. గమనిస్తారు కదూ..!

ఇండ్లు, స్థలాల అక్రమణదారులైనా, వాటిని దొడ్డిదారుల్లో అమ్ముకున్నవారైనా క్రీస్తువారు కారు.

దేవునికి 'ఆత్మలు' అవసరం.. 'ఆస్తులు' కాదు. ఆత్మలకు బదులు ఆస్తులకై వెంపర్లాడే వారు క్రీస్తు శిష్యులు కానేకారు. -వైకెయార్

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C | Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్, డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు సంప్రదించండి. మీరలా చేయుట వల్ల మొసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.
ఫోన్స్ : 9490266640, 9346960601.

## చాకిరేవు

-ఎడిటర్

# రహస్య కానుక సాతాను తంత్రం

### కానుకను రహస్యంగా ఇచ్చేవారి కోసం...



ప్రభువునందు ప్రియులకు ఒక మహత్తర వివరణను మరోసారి ఇస్తున్నాం. మీరును చదివి ఇందున్న సంగతులను గ్రహించాలని మేమెంతో కోరుతున్నాం. 'కానుక'ను గూర్చి మనం ఆలోచిస్తూ దేవుని గ్రంథాన్ని పరిశోధిస్తూ ముందుకు సాగుదాం. ప్రార్థనా మందిరాల్లో కానుక ఇస్తున్నపుడు రహస్యంగా ఇచ్చువారు అత్యధిక శాతం కనబడతాడు. ఎందుకలా ఇస్తున్నారని ఆలోచిస్తే ముందుతరం కాపరుల, నాయకుల బోధనలే అందుకు కారణమని సులువుగా గ్రహించ వచ్చును. ఒకనాడు అలాంటి బోధనలు విన్న నేటి తరం వారును అదే వరవడిని పాటిస్తున్నారు. అంతేగాని దేవుని ఉద్దేశాన్ని బైబిలునందు ఎరుగుటకు ప్రయత్నించుటలేదని అన్పిస్తుంది. బైబిలును, అందున్న లేఖనాలను సరిగ్గా చదవక అక్షరదోషాలతో చదువుటవలనే పాత తరం వారు కానుక విషయమై సరిగా అవగాహన చేసుకోలేదని మనం గ్రహించవచ్చును. క్రైస్తవుల్లో అత్యధిక శాతం వారు సంఘంలోపల, వెలుపల ఎవరికైనా కానుకిచ్చునపుడు రహస్యంగా ఇస్తుంటారు. ఎందుకంటే వారికి అలాగునే బోధింపబడింది. బోధను బట్టి బైబిలును పరిశోధించకపోవుట వల్ల సంఘంలో అత్యధిక శాతం ఉన్నత విద్యనభ్యసించిన వారున్ననూ, వారేగాక బైబిల్లో పండితులనుకుంటున్నవారు కూడా కానుకలు రహస్యంగా ఇచ్చువారి జాబితాలో చేరిపోతున్నారని మనకు స్పష్టంగా తెలుస్తుంది. విద్యార్హతలు ఉన్న వీరికి బైబిలు అర్థంకాలేదందుమా? వారు సరిగ్గా చదవలేదందుమా? లేక తమకు అవగాహనలోకి వచ్చిన సత్యాన్ని సంఘంలో ఘనంగా ప్రకటించు ధైర్యం లేదందుమా? ఆలోచించాలి! బైబిలు కానుకను ఎలా ఇవ్వమంటుంది? ఒకసారి లేఖనాలు చదువుదాం. ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాటల్లో 'రెండు కాసులు' ఇచ్చిన బీద విధవరాలు ఘనపర్చబడింది. ఆమె కానుక పెట్టెలో 'రెండు కాసులు' వేయుట ప్రభువు స్పష్టంగా చూచారు. అక్కడున్న వారికి ఆ కానుకను బయల్పరచారు. ఆలాగుననే అక్కడున్న గొప్పవారి కానుకలను గూర్చి కూడా మాట్లాడుతూ వారికున్న సమృద్ధిలో నుండి కొంత ఇవ్వగలిగారని చెప్పారు. యేసుకు మల్లే దేవుడు కూడా తనకు దశమభాగం ఇవ్వమన్నట్లు పాత నిబంధనలో చూస్తాం. అంటే నూటికి పదిశాతం. అనగా నూటికి పదిరూపాయలు. ఇక్కడ కూడా లేఖనం స్పష్టంగా కానుక ఎంత అని బయల్పరుస్తుంది.

### ఇక ఇచ్చిన కానుకలను గూర్చి చూద్దాం....

సంఘాల్లో కొందరు బోధకులు కానుకలతో మాకేం పనిలేదు. వాటిపైమేం ఆధారపడం అంటూ గొప్పలు పోతుంటారు. అలాంటి వారు తెలుసుకోవాల్సిన సంగతేమంటే కానుకలతో మీకేంపని లేక పోవచ్చు కాని దేవునికి చాలా పని ఉందని తెలుసుకోండి. ఆయన దృష్టి కానుకల పెట్టెపై కూడా ఉంటుందని బీదవిధవరాలు సన్నివేశంతో బైబిల్ సాక్ష్యమిస్తుంది. క్రైస్తవులు కానుకల విషయంలో బహు జాగ్రత్తగా ఉండాలి. మీరేం చేస్తున్నారో మీ సామర్థ్య మేపాటిదో మీరెంత ధారాళంగా కానుకలేస్తున్నారో చూచే దేవున్నే కలిగి ఉన్నామని ఎల్లపుడు గుర్తుంచుకోండి. లేఖనాలను బట్టి మన క్రియలుండాలే గాని మనిష్టమొచ్చినట్లుండరాదు సుమా! మొదట్నుండి మేమలాగే చేస్తున్నాం, మేమంతే అనరాదు. మేము మారలేము అని అసలనరాదు. ఇంతకూ రహస్యంగా ఇచ్చేది ఏంటి? బైబిలు ఏమంటోంది? రహస్యంగా ఇచ్చేది 'ధర్మము'. బిక్షగాళ్లకు మనం వేసేది ధర్మం. ప్రభువైన యేసుక్రీస్తు రహస్యంగా ఇవ్వమన్నది 'ధర్మము' కానుక కాదు సుమా! గ్రహించండి. లేఖనాన్ని చూడండి...

**★ నీవైతే ధర్మము చేయునపుడు 'నీ ధర్మము రహస్యముగా నుండు నిమిత్తము' నీ కుడి చెయ్యి చేయునది నీ యెడమచేతికి తెలియక యుండవలెను**

ప్రియులారా! కానుక- ధర్మములను గూర్చి కొంత మట్టుకు తెలుసుకున్నారని నమ్ముతున్నాం. బైబిలును మరింత తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. తగువివరణ పొందండి. లేఖనాలయందేమి ఉన్నదో గ్రహించి పాటించండి. అలా కానియెడల దేవుని తీర్పులో దోషులుగా మీరు పరిగణింపబడవచ్చు.

లేఖనాలను గౌరవిస్తూ కానుకలను ఇకపై రహస్యంగా వేయరని, ఇవ్వరని నమ్ముతున్నాం. ఎందుకంటే రహస్యంగా ఇచ్చేది ధర్మము. దేవునికి ధర్మము చేసేంతటిస్థితి మానవులమైన మన కుంటుందా...?! ఇంత తెలిసినా ఇంకా మేమలాగే చేస్తాం అని మీరంటే దేవునికి ధర్మము చేసే స్థితికి మీరెదిగిపోయారని మా బోటివాళ్ళందరూ అనుకుంటారు. బైబిలునందు ఎందరికో తెలియని వివరణలు ఇప్పటికెన్నో క్రైస్తవనాడులో వచ్చాయి. ఇక ముందూ వస్తాయి. క్రైస్తవనాడు కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి.. బలపరచి పత్రికను విస్తరింపజేయండి. అదే మీరు మాకిచ్చిన మహత్తర కానుక.

**దేవునికైనా, సేవకులకైనా ఇకపై మీరిచ్చే 'కానుక' బహిరంగా ఉండాలి.**

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

# క్రైస్తవులే చర్చనీయాంశం!

-వై. ఎల్. రవిరాజు

యేసుక్రీస్తు జీవించిన కాలంలో ఎన్నో బోధలు చేసారు. వాటిలో కొన్ని కొందరు గ్రహించగలిగితే మరికొందరు వాటికి అర్థాన్ని తెలుసుకొని గ్రహించేవారు. యేసుక్రీస్తు పలికిన మాటల్లో ఆయన అగుపర్చిన జ్ఞానాన్ని చూచి అనేకులు శాస్త్రులనుకున్నవారు, పండితులనుకున్నవారు దిగ్భ్రాంతి నొందినారని బైబిలు సాక్ష్యమిస్తుంది. తద్వారా అనేకులు యేసుక్రీస్తు కోసం చర్చలు ఆ తర్వాత విమర్శలు చేసారు.

**★ అందువలన వారాశ్చర్యపడి - ఈ జ్ఞానమును ఈ అద్భుతములును ఇతనికెక్కడినుండి వచ్చినవి.**

చూచారా! వారు ఆశ్చరపడటమే కాకుండా యేసుక్రీస్తు కోసం చర్చించుకుంటున్నారని అర్థమౌతుంది. ఆయన ఎక్కడికి వెళ్ళినా అక్కడ ఆయనే చర్చనీయాంశంగా ఉండేవారని ఆయన జీవితమే సాక్ష్యమిస్తుంది. చిన్నాపెద్ద తారతమ్య బేధము లేకుండా అందరిని ఆయన ఆకర్షించేవారు.. ఆదరించేవారు. అలాగే గద్దించేవారు మరియు స్వస్థత చేసేవారు. ఆయన జీవించినంతకాలం ఆయన గూర్చి ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎప్పుడు మా ప్రాంతంలో అడుగుపెడతారోయని ఎదురుచూసేవారు. జక్కయ్య అయితే చెట్టెక్కి మరీ ఆయన కోసం ఎదురుచూచాడు. యేసుక్రీస్తుని గూర్చి ఆ ప్రాంతంలో చర్చలు జరగకపోతే జక్కయ్యకు యేసుక్రీస్తునుగూర్చి ఎలా తెలుస్తుంది? యేసుని గూర్చి ఆ ప్రాంతంలో నివాసమున్నవారు మాట్లాడుకున్నప్పుడు జక్కయ్య వినివుంటాడనే లేఖనం బట్టి అర్థమౌతుంది. తద్వారానే ఆయనను చూచుటకు వేగిరపడ్డాడు. దీని బట్టి యేసు వెళ్లిన ప్రతీ చోటా ఆయన చర్చనీయాంశంగా మారారని మనం గ్రహించగలం. ఆయన జీవించిన కాలంలోనే కాదు గాని ఆయన తదనంతరం అపొస్తలుల కాలంలో కూడా శిష్యులు అగుపర్చిన జ్ఞానానికి అక్కడున్న ప్రజలు ఆశ్చర్యచకితులైనారు. భూమిని తలక్రిందులు చేయువారు ఇక్కడికీ వచ్చియున్నారని వారిని చూచి భయపడినట్లు బైబిల్లో చూడగలం. **' భూమిలో 3 వంతుల నీరు ఉంటే ఒక్క వంతు మాత్రమే నేల ఉంది. ఆ ఒక్క వంతు నేలలో ఉండి దేవుని సువార్త ప్రకటిస్తున్న మనుష్యులను చూచి కొన్ని లక్షలాదిమంది జనాంగం భయపడ్డారంటే వారు ఎంత గొప్పవారో అయుండాలి! ఆలోచించాలి. అక్కడున్న జనాంగాన్నే కాక భూమిని కూడా తలక్రిందులు చేసేవారు అని వారిని గూర్చి అన్నారంటే అపొస్తలుల మాటల్లో ఎంత బలముందో గ్రహించాలి. ఇది వారి గొప్పతనం కాదుగాని వారిలో ఉన్న దేవుని గొప్పతనం.'** దేవుని మాటలకు ఆయన చేసిన సృష్టి ఎప్పుడు దాసోహమే. మనుష్యులైతే వ్యతిరేకిస్తారేమో గాని సృష్టి యావత్తు ఆయన మాటలను ఆలకిస్తుంది..అంగీకరిస్తుంది.. ఆచరిస్తుంది. పైన చెప్పబదినవి మొదటి శాతాబ్ధంలో యేసుక్రీస్తు మరియు క్రైస్తవులుగా క్రీస్తును ధరించుకున్న వారి జీవితాలను గూర్చి.

మరి నేటి క్రైస్తవుల సంగతేంటి? క్రైస్తవులంటే సమాజంలో విలువుందా? వారి మాటలకు ఎవరైనా ఆశ్చర్యపడుతున్నారా? భయపడుతున్నారా? కనీసం వారి గూర్చి చర్చించుకుంటున్నారా? ఈ ప్రశ్నలన్నీ ఎప్పటికీ ప్రశ్నల్లానే ఉండిపోరాదు. వాటికి సమాధానంగా మన గురించి మనం సంచరించే ప్రాంతాల్లో చర్చలు జరగాలి. చర్చలకు కేంద్రబిందువులుగా నీవు, నేను ఉండాలి. ప్రతి సంవత్సరం ఎందరో ఎన్నో సువార్తలు చేస్తుంటారు. వాక్యాన్ని గంటల తరబడి బోధించేస్తుంటారు. స్వస్థతలకైతే కొదువే లేదు. డాక్టర్ల దగ్గర నయం కానివి కూడా మటుమాయం అంటుంటారు. అలా ఎన్నో ప్రకటిస్తున్నారు కదా మరి ఎవరైనా ఆశ్చర్యపడటం కాని చర్చించుకోవడం కాని జరుగుతుందా? జరగటంలేదెందుకు? వీరు చేస్తున్నవి బోధలైనా సరే, స్వస్థతలైనా సరే పొరుగువారికి హాస్యస్పదంగానే కనబడుతున్నాయే గాని వారిలో మార్పుకు అవి ఏ కోశానా దోహదపడుతున్నాయా? ఇలా చెప్పుకుంటూ పోతే నేటి క్రైస్తవ్యంల్లో అన్నీ ప్రశ్నలే. క్రైస్తవులు కలిగిన దేవుడేమో సమాధానానికి కర్తయని చెబుతుంటే నేటి క్రైస్తవుల్లో కొందరు మాత్రం ప్రశ్నార్థకంగా లోకంలో కనబడుతున్నారు. వారిని గూర్చి ఊళ్లోనే కాదు కదా వారి పక్కింట్లోకూడా చర్చ జరగదు. అంతగా తమ బ్రతుకులను వెలగబెడుతుంటారు. వారు చేస్తున్న చిత్రవిచిత్రమైన పనులను చూచి నిజంగా దేవునికోసం పనిచేసే క్రైస్తవులు ఎంతో మనోవేదనకు గురౌతుంటారు. వారిని మార్చుటకు పూనుకుంటుంటారు. గాని పుట్టుకనుంచి స్థిరపడిపోయిన మార్గంనుండి వారు నిజమార్గంలోకి వస్తారా? రారు. ఒకవేళ మారితే మంచిదే. అందుకు 'దేవునికి స్తోత్రము'. మన జీవితాలు లోకానికి పాఠాలుగా కాకపోయిన మన చుట్టూ ఉన్నవారికి మార్గదర్శకాలుగా ఉండాలి. అప్పుడే దేవుడు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొనవారమై ఆయన మనకు అలంకరించిన బిరుదు 'క్రైస్తవులు' కు న్యాయం చేసినవారమౌతాము. మనం జీవిస్తున్న జీవనం గూర్చి గాని మనం మాట్లాడుతున్న మాటలను గూర్చి గాని ఒక్కరైనా ఆలోచించగలిగితే అదే మనకు నిత్యజీవం. దేవునికి మనమిచ్చే ఫలం. ఆయన యొద్దే ఎప్పుడు తీసుకొనువారిగానే ఉండక ఆయనకే ఇచ్చువారిగా తయారవ్వాలి. ఎందుకంటే....

పుచ్చుకొనుటకంటే ఇచ్చుట ధన్యత అన్న దేవుని మాట దేవునికి కూడా వర్తిస్తుందన్నది గమనించండి. మనం దేవుని యొద్దనుండి పుచ్చుకొనే కన్నా మనమే ఆయనకు మహిమను తెచ్చేవారంగా ఉంటే మనం ధన్యులవుతాం. తద్వారా దేవుడే మనకు ఏం కావాలో అడక్కుండానే మన పాదాల చెంత ఉంచుతారు. ఇది కొత్త విషయమేంగాదు. అపొస్తలులయెడల దేవుడు జరిగించిందే. ఎందుకంటే ఈ లోకంలో తయారవుతున్న ప్రతివస్తువు భూమినుండి తయారవుతున్నదే. అలాంటి భూమినే మన పాదాలక్రింద పెట్టాడంటే మన అవసరతలు భూమికన్నా ఎక్కువేం కాదు. కాబట్టి ఆయనను సంతోషపెట్టే క్రైస్తవులుగా బ్రతుకుతూ ఆశీర్వాదాలను పొందుకుందాం.

# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

చదవండి! బలపడండి!! అనేకులతో చర్చించండి!!! మా కోసం ప్రార్థన చేయండి!!!!

ఈ శీర్షిక ఇప్పటికే పాఠకులనెంతో బలపరచిందని తెలిసింది. అవును! బైబిలును గూర్చి క్రైస్తవేతరుల్లోనే గాక క్రైస్తవుల్లో కూడా అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. వాటికి 'క్రైస్తవనాడు' ద్వారా ఇస్తున్న జవాబులు సేవకులను కూడా బలపరుస్తుయనీ తెలుస్తోంది. అయితే మీకో విన్నపం... మీరు తెలుసుకున్న జవాబులను మీకు వీలున్నంత మట్టుకు అందరితోను పంచుకోండి. అందువల్ల మరెందరో ఆయా జవాబులను ఎరిగేందుకు అవకాశముంటుంది. తద్వారా విమర్శనా దృష్టితో బైబిలును గూర్చి అజ్ఞానముగా మాట్లాడువారికి సమాధానం చెప్పుటయేగాక మనలోనూ అనేకులు 'వాక్యం'లో బలపడగలరు.


**గమనిక :** ఈ మధ్యే 'బైబిలు బాగోతం' అన్న పుస్తకాన్ని ఓ సహోదరుడు తెచ్చి యిచ్చారు. అందు ఆ రచయిత అనేక ప్రశ్నలను లేవనెత్తి విమర్శించారు. వాటికి సమాధానాలు త్వరలో వరుసగా ఇస్తాం. మేము స్పందించి జవాబులిచ్చుటకు ఓ బలమైన కారణముంది. అదేదనగా ఆ పుస్తక రచయితైన కోనా వీరబ్రహ్మం ఆయా బైబిలు కాలేజీలు పేర్లతో సహా తాను చదివిన బైబిలు డిగ్రీలను, సంవత్సరాలను కూడా 'బైబిలు బాగోతం' పుస్తకంలో ప్రచురించారు. ఆ వివరాలతోబాటు ఆయన లేవనెత్తిన ప్రశ్నలు, వాటికి జవాబులు త్వరలో.... వాక్యాసక్తులైన వారికోసం!

'క్రైస్తవనాడు' వ్రాసిన ఉత్తరానికి 'బైబిలు బాగోతం' పుస్తక రచయిత 'కోన వీరబ్రహ్మం' స్పందించారు. 'క్రైస్తవనాడు' జవాబులపై ప్రత్యుత్తరమివ్వటానికి అవకాశమివ్వమన్నారు. తప్పనిసరిగా వారికా అవకాశం 'క్రైస్తవనాడు' ఇస్తుందని సంతోషంతో తెలియజేస్తున్నాం.

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

# 'యేసుక్రీస్తు ఫోటో'

ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా?




వాక్యము దేవుడు అని ఘంటాపథంగా చెబుతున్న 'క్రైస్తవనాడు' పేపర్లో యేసుక్రీస్తు ఫోటో ఎందుకు వేస్తున్నారు? ఈ ప్రశ్న ఎస్ఎమ్మెస్‌గానూ మాకొచ్చింది. ఇదే అనుమానం ఏనాటినుంచో అనేక క్రైస్తవుల్లోనూ నానుతుంది. అది కూడా మా దృష్టికి ఎప్పుడో వచ్చింది. తగిన సమయమందు వివరించాలని మేం భావించాం. ఆ సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో ఉన్న సందేహాలను పటాపంచలు గావిస్తూ వైకెయార్ వివరణ లేఖనానుసారంగా.... త్వరలో!



- సంఘాల్లో స్త్రీలు మౌనంగా ఉండాల్సిందేనా?
- వాయిద్యాలు వాయించరాదా?
- క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?
- పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయం అవుతాయా?
- లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి?
- తదితర అనేక ప్రశ్నలపై లేఖనానుసార జవాబులు త్వరలో..

చదవండి! లేఖనాల్లో బలపడండి!! అందరికీ తెలియజేయండి!!!



# 5వ సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' కు శుభాకాంక్షలు

## నాడి

నాడి ..... నాడి .... నాడి ......
క్రైస్తవ నాడి ........ తెలిసిన ....
క్రైస్తవనాడుకు .... శుభములు
ఆనాడు ...... నుండి ......
ఏనాడు ..... అయినా ......
ఈనాడు ..... వరకు .....
క్రైస్తవుల విశ్వాసుల నాడి .....
కాపరుల ..... నాడి .....
సంఘముల ..... నాడి .....
ఫెలోషిప్‌ల ..... నాడి ......
రాజకీయ ..... నాడి .....
తెలిసిన.... క్రైస్తవనాడుకు
శుభాకాంక్షలు.....!
నాలుగు వసంతాలు
ముగించుకొని!!
ఐదవ.... వసంతంలోనికి ....
అడుగుపెట్టిన .....
ఆధ్యాత్మిక సామాజిక
వార్తా పత్రిక క్రైస్తవ నాడి తెలిసిన
క్రైస్తవనాడుకు
ఆశీర్వాద స్వాగత సుమాంజలి!!
హ్యాపీ క్రిస్మస్ మరియు హ్యాపీ న్యూఇయర్!!

# డిసెంబర్ ప్రాముఖ్యత.. నాడు!



**డిసెంబర్ 3**

➤ క్రీ.శ.1884లో రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు, భారత ప్రథమ రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ బీహార్‌లో జన్మించారు.

➤ క్రీ.శ. 1967లో దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్‌లోని జార్జ్‌షూర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ క్రిస్టియన్ బెర్నార్డ్ చరిత్రలో తొలిసారి ఓ గుండె మార్పిడి శస్త్రచికిత్స చేశారు.

➤ క్రీ.శ. 1991లో ప్రశ్నోత్తరాల సమయం మొట్టమొదటిసారిగా టీవీలో ప్రసారమైంది.

**డిసెంబర్ 4**

➤ క్రీ.శ. 1924లో గేట్ వే ఆఫ్ ఇండియాను అప్పటి వైస్రాయ్ ఎర్ల్ ఆఫ్ రీడింగ్ ప్రారంభించారు.

➤ క్రీ.శ. 1971 నౌకాదళ దినోత్సవం. పాకిస్థాన్‌లోని కరాచీ హార్బర్‌పై 'ఆపరేషన్ ట్రైడెంట్' పేరుతో భారత నౌకాదళం జరిగిన సాహసోపేతమైన పోరాటానికి గుర్తుగా ఏటా డిసెంబర్ 4న 'నౌకాదళ దినోత్సవం' జరుపుకొంటున్నాం.

**డిసెంబర్ 5**

➤ క్రీ.శ. 1958లో రెండో ఎలిజబెత్ రాణి బ్రిటన్‌లో సబ్ స్క్రైబర్ ట్రంక్ డయలింగ్ సర్వీసు (ఎస్‌టిడి) ప్రారంభించారు. బ్రిస్టల్ నుంచి ఎడింబర్గ్‌లోని లార్డ్ ప్రావోస్ట్‌కు ఫోన్ చేసి హలో చెప్పారు.

➤ క్రీ.శ. 1972లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జ్ఞాపకార్థం ఒంగోలుజిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారు.

**డిసెంబర్ 6**

➤ క్రీ.శ. 1956లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరణం.

➤ క్రీ.శ. 1897లో మోటరైజ్డ్ ట్యాక్సీక్యాబ్‌లు నడిచిన తొలి నగరంగా లండన్ చరిత్ర పుటలకు ఎక్కింది.

**డిసెంబర్ 7**

➤ క్రీ.శ. 1941లో రెండో ప్రపంచయుద్ధంలో అమెరికాలోని పెరల్‌హార్బర్‌పై జపాన్ దాడి చేసింది.

➤ క్రీ.శ. 1972లో చంద్రుడిపైకి మనిషికి పంపేందుకు నాసా తలపెట్టిన అపోలో మిషన్‌లో ఆఖరి వ్యోమనౌక అపోలో-17 ప్రయోగం. దీని తర్వాత చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రయోగాలకు నాసా స్వస్తి పలికింది. భూమికి 45వేల కిలోమీటర్ల ఎత్తులో అపోలో 17 తీసిన భూమి ఫొటోగ్రాఫ్ 'ద బ్లూ మార్బుల్'గా ప్రసిద్ధి చెందింది.

మరికొన్ని 15 పేజీలో...

# భారత క్రైస్తవ హృదయరాగం



సహోదరి వివేకవతి. జో
విజయనగరం

ఆసేతు హిమాచలంనుండి
సప్తసముద్రాలందాక
మారుమ్రోగనీ
క్రీస్తు సువార్త గీతికా రవళి
హిందూసాగర తీరందాటి
భూదిగంతాల నినందించు
క్రీస్తు రక్షణ సూక్తి నినాదం
వినిపించు నీ సత్యవేద సారాంశ గీతికానుస్వరం
త్రివేణీ సంఘమ స్థానం వద్దనే ఆగావేమో!
మహోద్యమంలా మారు
సువార్త సునాద సత్యసంకీర్తనా గానమెత్తి
గళం వినిపించు ఖండ ఖండాంతరముల
కాశ్మీర అందాలు కులూమనాలి సోయగాలలో
విహరించి పరవశించి మరువకు సుమ్మా!
గగన సీమలందాక రయమున
రాజుండేసురమ్యమౌ రక్షణ సునాదగీతం పల్లవించనీ
మానససరోవరాన శ్వేతహంసల
మూగ భాషల భావం వెతుకుతూ కూచోకు
సమయమింకలేదు - శాంతి కపోతంలా మారు
మానవాళినంతా సిద్ధపరచి కలయతిరుగు
లోకమిచ్చు శాంతి గాక
నిత్యశాంతి ప్రదాత - నీతి కరుదేసుడున్నాడని
గానాలాపన చేస్తూనే ఉండు-
ప్రధాన దూత బూర శబ్ద తరంగాలు చెవి సోకునంతవరకు





# సాక్ష్యాలు తక్కువ! దుర్భోధలెక్కువ?

మీకో సాక్ష్యం. తద్వారా మీ కుటుంబానికో సాక్ష్యం లేకుంటే యేసుక్రీస్తుని మీరేం బోధించగలరు? మీ బోధలైనా వ్రాతలైనా ఏం ఫలిస్తాయి? లోకస్థులు మిమ్మల్ని నిలబెట్టి నీ బ్రతుకేంటి? నీ కుటుంబ పరిస్థితేంటి? అన్న ప్రశ్నలు సంధిస్తే మీరేం చెబుతారు? మీ ద్వారా ప్రభువైన యేసుక్రీస్తుకి, తద్వారా తండ్రియైన దేవునికి మహిమా, ఘనతా, ప్రభావాలెలా వస్తాయి? ఆలోచించండి! మారు మనస్సు పొందండి!!




# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**


వజ్రాల కంటే కెంపులు ఖరీదైనది



❖ ఫోన్లు వచ్చిన తొలిరోజుల్లో 'హెలో'కు బదులుగా 'ఏహేయ్' అనేవారు.

❖ రోజూ అరగంట జాకింగ్ చెయ్యడం వల్ల ఏకాగ్రత, దృశ్యసంబంధ జ్ఞాపకశక్తి మెరుగుపడతాయి.

❖ స్పెయిన్ అంటే కుందేళ్ల భూమి అని అర్థం.

❖ ఇంకా లోతుకు వెళ్లేందుకు మొసళ్లు రాళ్లను మింగుతాయట.

❖ న్యూయార్క్‌లో పార్కింగ్‌ఫైన్ కింద వసూలయ్యే మొత్తం ఏడాదికి 1330 కోట్ల రూపాయలు.

❖ హాలీవుడ్ నటుడు టామ్ హాంక్ అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్‌కు బంధువు.

❖ నీరు మరిగే ఉష్ణోగ్రత ( 100 డిగ్రీల సెంటీగ్రేడు) కంటే మనిషి లాలాజలం మరిగే ఉష్ణోగ్రత ఎక్కువ.

❖ 80 సంవత్సరాలంటే ఎన్ని గంటలో తెలుసా... సరిగ్గా 700800!

కుక్కలన్నింటిలో జర్మన్ షెపర్డ్ జాతి మనుషులను ఎక్కువగా కరుస్తాయట!



❖ మనిషి పక్కటెముకలు ఏడాదికి 50 లక్షలసార్లు కదులుతాయి.

❖ ఖడ్గమృగాలు నీళ్లు లేకుండా అయిదు రోజులు బతకగలవు.

❖ పురుషులు వేసుకునే జాకెట్ స్లీవ్స్‌కు గుండీలు పెట్టే ఫ్యాషన్‌కు ఆద్యుడు నెపోలియన్ బోనపార్టె.

❖ క్రీ.పూ. 200 ప్రాంతంలో గ్రీసులోని స్పార్టా నగరంలో ఒక్కో పౌరుడికీ 20 మంది బానిసలుండేవారట.

❖ టీవి వచ్చిన తొలినాళ్లలో సబ్బు (డిటర్జెంట్) పౌడర్ తయారీదారులే సీరియళ్లను సమర్పించే వారు. అందుకే ధారావాహికలను 'సోప్స్' అనడం పరిపాటి.

❖ 1572వ సంవత్సరం వరకూ ఇంగ్లిష్‌లో 'మస్కిటో' అనే పదము లేదు. అప్పటి వరకూ దోమలను 'బైటింగ్ ఫైస్' అని పిలిచేవారు.

❖ పిల్లలుకు బాగా నచ్చే 'పోక్‌మాన్' అంటే పాకెట్ మాన్‌స్టర్.

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## అంశం : మతమనే ముసుగులో మగ్గుతున్న క్రైస్తవ్యము


**పాస్టర్ కె. సుందర్ రాజు**

మతము అను పదమునకు అనేక రకములైన అర్థాలున్నాయి. మతమును స్వీకరించడము అంటే స్వార్థానికి బలైపోయామని దాని అర్థము. అది ఏ మతమైనా దాని గుంపును పెంచుకోవడానికి బలవంతము చేస్తుంది. దాన్ని స్వార్థము అంటారు. దానినే బలవంతపు మత మార్పిడి అంటారు. ఏదైనా మంచి కార్యము జరిగితే క్రియా రూపేణా మానవత్వ విలువలు ఎరిగిన ఏ వ్యక్తిగాని ఆ మంచి కార్యమును బట్టి మతాన్ని మార్చుకోడు గాని మనస్సు మార్చుకుంటాడు. ప్రతి మనిషికి జన్మత: ఒక మతము కలిగి వుండడము ఒక సహజ కారణము. కనుక మతము అనబడిన దాన్ని మహిమ కార్యాలకు పోల్చరాదు. మతము వేరు, మహిమ వేరు. కాబట్టి మతమనునది జన్మత: మన తల్లిదండ్రులు కలిగియున్నది. ఏ మతమైనా అది మనదని మనము చెప్పుకోకపోయినా ప్రాంతాన్ని బట్టి, దేశాన్నిబట్టి జన్మస్థలమును బట్టి మనల్ని ఫలానా మతస్తులని ప్రజలు పిలుస్తారు. అలాగే ఆ దేశ రాజ్యాంగము ప్రభుత్వపరంగా మనకు ఒక మతము అనే ముద్ర వేస్తుంది. అదే మనకు జీవిత కాలమంతా వర్తిస్తుంది. కానీ! మహిమ వేరు. మతముతో దాన్ని పోల్చరాదు. మహిమ లేక భక్తి అనునది జన్మత: వచ్చేవే అని భావించరాదు. మనిషి జన్మించిన నాటి నుండి 4 దశలుగా జీవిత మార్పులు కలిగి వుంటాడు. వయస్సురీత్యా బాల్యం, యవ్వనం, కౌమారం, వృద్ధాప్యం అను వయోవస్థలతో పలు మార్పులు కల్గివుంటాడు. మంచి మనిషిగానో, మంచి భక్తుడుగానో, చెడ్డ వ్యక్తిగానో, నరహంతకుడుగానో మారిపోవడం వాని మనస్సుకు సంబందించిన విషయం. దాన్ని ఎవరూ ఆపలేరు. మన పెద్దల సామెత ఒకటి గమనించండి. మనసుంటే మార్గాలెన్నో అంటుంటారు గదా. అలాగే మనస్సు ఏ వయస్సులో మారుతుందో? ఎవ్వరి ద్వారా మారుతుందో? ఏమైపోతుందో? జన్మించిన నీకు గాని, జన్మనిచ్చిన ఆ తల్లిదండ్రులకు గాని ఎవరికీ తెలియదు. మన జీవిత పయనం, మన మనస్సు మార్పిడి ఎప్పుడు? ఎక్కడ? ఎవరి ద్వారా మారుతుందో మీకు తెలుసునా? కొన్ని అనుభవాలు గమనించగలరు. కొందరి తల్లిదండ్రుల ఆవేదన ఇలా మనము వింటూ వుంటాము. అయ్యో! మావాడు ఇలా చేస్తాడని ఎన్నడూ ఊహించలేదు. డిగ్రీ పూర్తయిన తర్వాత ఉన్నత విద్య అభ్యసించాలనీ, వాడు గొప్పవాడు కావాలనీ, ఎన్నో పదవులు అలంకరిస్తాడని, వాడి తెలివి వాని తండ్రి కంటే గొప్పదని మొన్నటిదాకా కలలు కన్నాము. మా బిడ్డను ఎవరో గాని 10వ తరగతి నుండి వాడి మనస్సు మార్చేసారు. ఇప్పుడు వాడు ఎందుకు కాకుండా పాడైపోయాడు' అని అంటారు. ఇంకా లోకజ్ఞానం తెలియని ఇద్దరు ప్రేమికులు చట్టాన్ని ఆశ్రయిస్తే చట్టమేమి చేస్తుందంటే ఏ పోలీసు స్టేషన్‌లోనో, ఏ గుడిలోనో 2 పూలదండలు మార్చి వివాహం చేస్తుంది. అందుకు కారణం వారు మేజర్లు కనుక. వారు 18 సం॥ దాటిన వయస్సు కలిగిన యువతి, యువకులు. వారి మనస్సులు కలిశాయి. కనుక వారిని ఎవ్వరూ విడదీయకండి అని జతపరచి భద్రత కల్పిస్తూ ఒక ఇంటి వారిని చేసి పంపిస్తుందీ న్యాయస్థానం. అప్పుడు వీరికి కులాలడ్డురాలేదు. మతాలడ్డురాలేదు, మనుషులు వేరుగా పెరిగినా వారి మనసులు మార్చుకున్నారు. ఇద్దరు కలసి ఒకే మార్గములో పయనించారు. వారి దృష్టిలో అది మంచి మార్గము గానే వారికి అనిపించింది. మన అందరి దృష్టికి అది చెడ్డకావచ్చును. మారింది వారి మనస్సు. వారెన్నుకున్న మార్గము. వారి దృష్టికి మంచిది కనుక అడ్డుకోవడానికి ఎవరి తరము కాదు. అలాగనే ప్రతి విషయములోనూ మనిషికి స్వేచ్ఛా స్వాతంత్యం వుందని మనము గ్రహించాలి. మతమనే ముసుగు క్రైస్తవ్యాన్ని ఎంత కాటేసి చంపుతున్నది. 60 సంవత్సరాలుగా గ్రహించండి. మనము భారతదేశములో హిందూ మతస్తులముగా పిలువబడుతున్నాము. మొదట ఈ పారసీకులే విగ్రహారాధికులు అని చరిత్ర ఘోషించుచున్నది. ఈ పారసీకుల చెడ్డ నామమే హిందూ అనీ, వెలివేయబడి హిందూగా ముద్రించబడినట్లు అర్థమిట్లున్నది. హిందూ అనగా నల్లని, అపహరించువారు అని గ్రహించాలి. మీరు బైబిల్లో ఎస్తేరు గ్రంథము నందు గమనించినట్లైతే హిందూ దేశము మొదలుకొని కూషు దేశము వరకు అని చరిత్ర ప్రారంభమవుతుంది. అలాగునే రెండవదిగా రాజగు భెల్షాసరు గోడమీద రాతను చూచి ఘోరమైన పాపము చేసి దేవుని రాతను చూచి మరణ పడకలో పడి నాశనమై పోవుచుండగా ఆ రాత అర్థము ఈ రీతిగా తీర్పు నిచ్చినది. నీ ప్రభుత్వ విషయంలో దేవుడు లెక్క చూచి ముగించెను. ఆయన త్రాసులో తూచగా నీవు తక్కువగా కనబడితివి. నీ రాజ్యము నీ వద్దనుండి తీయబడి మాదీయులకును, పారసీయులకును ఇవ్వబడును. యెరూషలేము నుండి తెచ్చిన దేవుని పాత్రలను అపవిత్ర పరచినందున ఈ రోజు తన తండ్రి నెబుకద్నేజరు తెచ్చిన పాత్రల వలన సురాపానము సేవించి దేవుని దృష్టికి చెడు కార్యము చేసి శాపము తెచ్చుకున్నాడు. దానియేలు 5:1, 25 అప్పటి నుండి దేశము మాదీయుల వశమై తరువాత పారసీకుల పరమైనది. దానియేలు 1:21 ఎవరూ ఈ పారసీకులు అనుకుంటున్నారా! హిందూ మత అర్థము చీకటి గల లేదా దొంగ అనే అర్థమొచ్చె ఈ పేరుకు మూలం. ఆరంభమెప్పుడంటే క్రీ.పూ. 539 సంవత్సర కాలములో దేవుడు బాబేలులో తన కొరకు ఇద్దరి రాజులను అభిషేకించి తన సేవకులుగా ఎన్నుకున్నాడు. ఆ ఇద్దరిలో ఒకరు దేవుని మందిరమును పడగొట్టడానికైతే, మరొకరు దేవుని మందిరమును కట్టడానికి ఎన్నిక చేయబడ్డారు. వారిద్దరు పేర్లు నెబుకద్నేజరు, కొరెషు ఎజ్రా 1:1-3, యెషయా 44:28, నా మందకాపరి కోరెషు, యెషయా 45:1, తానభిషేకించిన కోరేషు పారసీకుడు, ఈ పారసీకులు విగ్రహారాధికులను విగ్రహారాధన మాన్పించి, జీవము గల దేవుని అంగీకరించిన విగ్రహారాధికుల కిచ్చిన బిరుదే ఈ హిందూ లేక సింధూగా వచ్చింది. మనదేశములో మనమిప్పుడు హిందూ మతస్థులముగా పిలవబడుతున్న సందర్భమున క్రీ.శ. 52,53 ప్రాంతములో సత్యమైన మార్గము మనకు ఆనాడు పారసీకులకందిన అభిషేకము రక్షణ క్రీస్తు నందు మనకు లభించినది. ఆ తరువాత భారతదేశములో క్రైస్తవ భక్తి విస్తరించే కొలదీ అది ఒక క్రైస్తవ భక్తిగా కాక మతముగానే పిలువబడి ఇప్పుడు క్రైస్తవ మతముగా ప్రభుత్వ పరంగా కూడా మతమని ముద్రించబడినది.

(రెండవ భాగం వచ్చే సంచికలో..)

**బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...**
**www.christavanaadu.com**

# సిబిసియన్‌సి ఫీల్డ్ కౌన్సిల్ క్రిస్మస్

***1 డిసెంబర్, విజయనగరం :*** సిబిసియన్‌సి ఫీల్డ్ కౌన్సిల్ క్రిస్మస్ నేడు స్థానిక సిమ్స్ చర్చిలో జరిగింది. సిబిసియన్‌సి కన్వీనర్ 'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్ కార్యక్రమాన్ని ఆద్యంతం ఓ క్రమంలో నడిపించారు. సిబిసియన్‌సి నాయకులతో బాటు స్థానిక నాయకులు వేదికనలంకరించారు. గాజువాకలో గల ఎపి బైబిల్ కాలేజీ ఫౌండర్ వాక్యాన్నందించారు. ముఖ్యఅతిథిగా ఎసిపి ప్రేంబాబు విచ్చేసి క్రిస్మస్‌ను గూర్చిన సందేశాన్ని, శుభాకాంక్షలను తెలిపారు. తామేరోజు ఎక్కడుంటామో తెలియదని తమ పోలీసు శాఖ అలాంటిదని ఆయన అన్నారు. అందువల్లే ఆర్.ఎస్.జాన్ తన్ను ఈ వేడుకకు ఆహ్వానించినపుడు కార్యక్రమంలో పాల్గొనే వీలుంటుందా లేదాయని సందేహించానన్నారు. దేవుని కృపవలన రాగలిగానని చెప్పారు. తదనంతరం కేక్ కటింగ్ చేసారు. విజయనగర పరిసర ప్రాంతాల్లోనే మిషనరీగా క్రీ.శ 1979 నుంచి సేవ చేస్తున్న రెవ. సుకుమార్. బొబ్బిల్లో మిషనరీగా సేవలందిస్తున్న విజయకుమార్‌లు పాల్గొన్న వారిలో ఉన్నారు. తమ సందేశాలను ఆహూతులకు, విశ్వాసులకు వినిపించారు.



శుభాకాంక్షలందిస్తున్న ఎ.సి.పి. వై. ప్రేమ్ బాబు


కేక్ కటింగ్ చేస్తున్న ఆర్.ఎస్.జాన్, శామ్ కుమార్ ప్రక్కన కూర్చున్న వారు రెవ.సుకుమార్



**భోజనాలకు... వందరూపాయలకు వెంపర్లాడకండి!**
**దేవుని వాక్యానికై వెదులాటలో నిత్యం తరించండి. - వైకెయార్**

క్రైస్తవనాడు పాఠకులకో సదావకాశం!

**జర్నలిస్ట్ లేక రచయిత**
**ఏం వ్రాయాలి? ఎలా ఉండాలి?**

మీ అభిప్రాయాలు మాతో పంచుకోండి! వాటిని తదుపరి సంచికల్లో ప్రచురిస్తాం.

సమాజానికి మేలుకలిగించే రచనలతో... అనేకులకు మాదిరి అన్పించే విధంగా జీవిస్తున్న మీకు తెలిసిన జర్నలిస్టులు, రచయితలను గురించి తెలియజేయండి. మీ వివరణలతోబాటు మీ ఫోటో పంపండి. వీలుంటే వారి ఫోటోలను కూడా పంపగలరు. ప్రచురించబడిన ప్రతి వివరణకు ప్రోత్సాహ కానుకగా రూ. **500/-** లు పంపబడతాయి. క్రైస్తవనాడు మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోమని కోరుతున్నా. -ఎడిటర్

మీకో 'అద్వితీయ జర్నలిస్ట్'ను త్వరలో పరిచయం చేస్తా!

క్రైస్తవనాడులో వచ్చిన పై ప్రకటనకు స్పందించి రచనను పంపిన **సిస్టర్ పద్మావతి** (నక్కపల్లి) గార్కి క్రైస్తవనాడు అభినందనలు తెలుపుతోంది. ఆ రచనను పాఠకులకు జనవరి సంచికలో అందిస్తాం. క్రైస్తవనాడు పాఠకులే కాదుగాని ఎవరైనా సరే తమ రచనలు కూడా పంపితే తదుపరి సంచికల్లో ప్రచురించగలం. - ఎడిటర్



బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

**కెరుగ్మా**
**[సువార్త ప్రకటన]**
**మహోత్సవాలు**
**KERUGMA festivals**
**4,5,6 February 2011**
4,5,6 ఫిబ్రవరి 2011 (శుక్ర, శని, ఆది)
జీవజలములు రేడియో పరిచర్య ఆధ్వర్యంలో, వైజాగ్ సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం గ్రౌండ్‌లో జరుపబడును.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in
Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040
ANDHRA PRADESH, INDIA.
RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

క్రీస్తునందున్నవారికి, పాఠకులకు, ప్రకటన కర్తలకు
మినిస్ట్రీ అధిపతులకు, కాపర్లకు
క్రీస్తు శకం 2011 శుభాకాంక్షలు

# కిరణ్‌క్రిష్ణ వారి క్రిస్మస్ వేడుక

## బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు –బైబిల్


సర్కిల్‌లో దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఛైర్మన్ వి. కృష్ణ ప్రసాద్ శ్రీమతి కిరణ్మయి, కుమార్తె హరిణిలు

**25 డిసెంబర్, విశాఖ :** అలవాటు చొప్పున కిరణ్‌క్రిష్ణ కన్స్‌ట్రక్షన్స్ వారు ఈ యేడాదీ క్రిస్మస్ వేడుకను ఘనంగా జరిపారు. సంస్థ ఛైర్మన్ క్రిష్ణప్రసాద్ ఈ యేడాది ప్రత్యక్షంగా వేడుకలో పాల్గోలేకపోయినా వారి కుటుంబస్థులు క్రిస్మస్ వేడుకను ఘనంగా జరిపారు. **"తండ్రి ఏమి చేయుట చూచునో కుమారుడదే చేయునన్న"** యేసుక్రీస్తు మాటలు నేడు ఛైర్మన్ క్రిష్ణప్రసాద్ కుమారుని విషయంలో నెరవేరాయి. ఆయన కుమారుడు కార్యక్రమాన్నంతా ఆద్యంతం పర్యవేక్షిస్తూ అనేకమంది బీదలను ఆదరించారు. చలికాలానికి ఉపశమనంలా 'దుపట్లు' పంచారు. వాటితో బాటు ప్రతి వారికీ భోజనాలు ఏర్పాటు చేసారు. గత మూడేళ్లుగా 'క్రైస్తవనాడు' కిరణ్‌క్రిష్ణ సంస్థ చేస్తున్న క్రిస్మస్‌ను గూర్చి వివరిస్తుంది. అందుక్కారణం... సంస్థవారు క్రైస్తవులు కాకున్నను క్రిస్మస్‌ను ఇంత ఘనంగా చేయుటే. అది ఇక్కడే చూడగలం. రాష్ట్రవ్యాప్తంగానే కాదుగాని దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సంస్థవారి సేవాపరిచర్యలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రార్థిస్తున్నాం. అలా వారు చేయాలంటే దేవుడు ఆ సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి. అందుకోసం క్రైస్తవనాడు పాఠకుల్లోనూ అనేకులు ప్రార్థిస్తున్నామని తెలియజేస్తుంటారు. వారందరికీ క్రైస్తవనాడు కృతజ్ఞతలు చెబుతోంది. దేవుని యెడల భయభక్తులు గల ఛైర్మన్ క్రిష్ణప్రసాద్ మరియు వారి కుటుంబం కొరకు, అందరియెడల వారు చూపే ఆదరాభిమానాల కొరకేగాక అవి ఎల్లలు లేక సాగాలని ఆశిస్తూ ప్రార్థించాలన్న అవసరం ప్రతి క్రైస్తవునికి ఉందని నాడు అక్కడున్న క్రైస్తవులెందరో సంతోషంతో తెలిపారు. అట్టి సంస్థలు అభివృద్ధి చెందితే వారి సేవలు విస్తరించబడతాయి. అపుడెందరో బీదలు, అక్కరగలవారు లబ్ధిపొందగలరు.

**బీదలను కటాక్షించువాడు ధన్యుడు –బైబిలు**

దేవుని చిత్తం కూడా బీదలను ఆదరించుటేనని బైబిలు చెబుతుంది. సర్వలోకులూ ఆయన పిల్లలే. అందులో ఎందరో బీదలు. అందరికీ సహకరించుట దైవత్వం. మానవత్వం నుండి దైవత్వానికి ప్రయాణించుటే మానవ జీవితానికి దైవంచే నిర్ణయించబడిన గమ్యం. ఆ గమ్యం వైపు దినదినానికి ప్రయాణిస్తున్న కిరణ్‌క్రిష్ణ సంస్థ ఛైర్మన్ వి. కృష్ణప్రసాద్ మరియు వారి కుటుంబ జీవనశైలి అనేకులకు ఆదర్శమన్న మాటలే అక్కడ వినిపించాయి.

**ఆయన** (దేవుడు) **సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, 'సత్‌క్రియలందాసక్తిగల ప్రజలను' తనకోసరమై పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను – బైబిలు**


పర్యావేక్షిస్తున్న ఛైర్మన్ కుమారులు అవినాష్



## శ్రీకాకుళంజిల్లా పాలఖండ్యాంలో
## బ్రదర్ వై.రామ్మోహనరావు (విశాఖ) సాక్ష్యప్రసంగాలతో
# 'పాస్టర్స్ ఫెలోషిప్'





**డిసెంబర్ 15, పాలఖండ్యాం, శ్రీకాకుళం :** స్థానిక పాస్టర్ జి. ఆల్ఫోన్స్ నిర్వాహణలో శ్రీకాకుళం జిల్లా కాపర్ల సహవాస సదస్సు జరిగింది. పాస్టర్ గంజి ఎజ్రా, రాజాం సి.ఐ. శశిభూషణరావు పాల్గొన్నారు. కాపర్లను బలపర్చారు. క్రైస్తవులంటే తనకెంతో ప్రేమన్నారు సి.ఐ. శశిభూషణ రావు. మొన్న ఎనిమిదో తేదీన విశాఖలో జరిగే కొండగుడి పండగలో తాను గుండు గీయించుకున్నానని చెప్పారు. తనకు యేసంటే ఎంతో ఇష్టమన్నారు. శాంతి సమాధానాలను ఇచ్చే దేవుడు యేసన్నారు. క్రైస్తవులంటే ప్రార్థన చేస్తారని శాంతిగా ఉంటారన్న నమ్మకం తనకుందన్నారు. తనకు తన తల్లి అన్నా ఎంతో ప్రేమని చెప్తూ బిడ్డలు తల్లిదండ్రులనెలా గౌరవించాలో బయల్పరచారు. తల్లిని తలంచుకొన్నప్పుడాయన విలపించారు. తదనంతరం బ్రదర్ వై. రామ్మోహనరావు తన సాక్ష్యంతో పాటు వాక్యాన్ని చెప్పారు. క్రీ.శ. 1999లో దేవుని దర్శనంతో క్రైస్తవునిగా మారానన్నారు. నాటి నుంచి తన్నెందరో దైవజనులు ప్రార్థనలతో బలపర్చారని చెప్పారు. వారిలో ప్రముఖులు... తనకు గురుతుల్యులు విశాఖలో ప్రముఖ పాస్టరైన రెవ.డా.ఎం.ఎ.పాల్ అన్నారు. అలాగే వేదికపైనున్న జాన్ కూడా తనకోసం అనేకమంది దైవజనులచే ప్రార్థన చేయించేవారన్నారు. తన సేవలో ఇకముందు పల్లేటూళ్లలో గల అనేకులను బలపర్చాలన్న ఆలోచన కలిగి ఉన్నానన్నారు. అందుక్కారణంగా క్రైస్తవనాడు ఎడిటర్ వై. కనకరాజు అన్నారు. క్రైస్తవనాడు కనకరాజు తనతో ఎక్కువ సహవాసం కలిగి ఉంటారని, తామెన్నో విషయాలను అర్ధరాత్రులవరకు చర్చిస్తుంటామని చెప్పారు. ఈ కూటమికి ముఖ్యకారణం ఐదు జిల్లాల్లో గల అన్ని మండల పాస్టర్లను ప్రభువులో బలపర్చాలన్నదే. ముందుగా శ్రీకాకుళం జిల్లాలో ఈ విధంగా మొదలైందన్నారు. కాపర్లను బలపర్చితే అనేకమంది విశ్వాసులను బలపర్చినట్లేనన్నది తన అభిప్రాయమన్నారు. మీరు కూడా మా గురించి ప్రార్థించండని శ్రీకాకుళం పాస్టర్స్‌కు చెప్పారు. రెవ. గంజి ఎజ్రా బైబిలుకు సంబంధించిన రచనలున్న విలువైన పుస్తకాలను కాపర్లకు ఇచ్చారు. తదనంతరం కాపర్లకు నూతన వస్త్రాలను బ్రదర్ వై. రామ్మోహనరావు ఇచ్చారు. విశాఖ పాస్టర్ క్రిష్టోఫర్ నడిపింపులో కూటమి సాగింది. భోజనలతో కాపర్ల సదస్సు ముగిసింది. అదే రాత్రి సువార్త కూటమిని ఆ ప్రాంతంలో స్థానిక పాస్టర్ రెవ. జి. ఆల్ఫోన్స్ ఏర్పాటు చేశారు. ఆ కూటమిలోను బ్రదర్ వై. రామ్మోహన్ రావు సువార్త అందించారు.

# ప్రపంచ శాంతి పండుగ ఆరిలోవ గ్రాండ్ క్రిస్మస్



**డిసెంబర్ 17, ఆరిలోవ, విశాఖ :** స్ధానిక టిఐసి పాయింట్ దరి 'ప్రపంచ శాంతి పండుగ ఆరిలోవ గ్రాండ్ క్రిస్మస్' పేరున సభ జరిగింది. స్ధానికులైన బ్రదర్ సన్యాసిరావు, బ్రదర్ అనిల్‌లు ఈ సభను ఏర్పాటు చేశారు. ముఖ్య ప్రసంగీకునిగా రెవ.డా. వి. స్టీవెన్ విచ్చేశారు. 'బ్లాక్‌స్టీవెన్'గా ఈయన అనేకులకు సుపరిచితులే! పాస్టర్ సుకుమార్ ఆరాధనలో నడిపారు. క్రిస్మస్‌ను గురించి పాడుతూ 'ఖవాలీ'ని ఆరిలోవవాసులకు పాస్టర్ సుకుమార్ పరిచయం చేసారు. క్రీస్తుని గురించి 'ఖవాలీపాట' ఇదే మొదటిసారి విన్నామని ఆరిలోవ వాసులు చెప్పుకున్నారు. 'స్కిట్స్' రూపాన క్రీస్తు మహిమలు స్ధానికులకు ప్రదర్శించారు. చివర్లో అందరికీ భోజనాలు ఏర్పాటు చేసారు. చలి విపరీతంగా ఉన్ననూ సుమారు రాత్రి 11 గంll వరకు సభను జరిపించారు.

ఈ సభకు స్ధానికులే ఎక్కువగా సహకరించారని అందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నిర్వాహకులైన బ్రదర్ సన్యాసిరావు, బ్రదర్ అనిల్‌లు చెప్పారు. బ్రదర్ అనిల్ క్రీస్తు నెరిగి కేవలం మూడేళ్లే అయిందని తెలుస్తోంది. క్రీస్తు కొరకు కార్యాలు చేయుట ముఖ్యం కానీ, క్రీస్తుని నమ్మి ఎన్ని ఏండ్లయిందన్నది ముఖ్యం కాదని బ్రదర్ అనిల్ నిరూపించారని కూడిన విశ్వాసులన్నారు. ఈ కార్యక్రమాల్లో వేదికనలంకరించిన వారిలో స్ధానిక నాయకులు అప్పారావు, క్రైస్తవనాడు ఎడిటర్ వై. కనకరాజు తదితరులున్నారు. నిర్వహకులకు ఇట్టి సభ ఏర్పాటు ఇదే మొదటి సారి కాబట్టి కొన్ని లోటుపాట్లున్నాయి. వాటిని బట్టి ఇకపై జరిపే సభల్లో జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వారికి నేర్పుటకే ప్రభువు అలా చేసారెమో? ఆలోచించాలి.. నేర్చుకోవాలి.అప్పుడు సేవలో మరింత ముందుకెళ్లగలరు.



ప్రసంగిస్తున్న రెవ.డా. వి. స్టీవెన్



సభను ఏర్పాటు చేసిన బ్రదర్ సన్యాసిరావు, బ్రదర్ అనిల్‌లు


బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

**మిషనరీలకు అడ్రసులు ఇస్తే ఏంలాభం? మీ అడ్రసులు వాడుకొని వారు సంపాదించుకుంటారు. మనప్రభువైన యేసుక్రీస్తుకి మీ అడ్రసులివ్వండి. మిమ్మల్ని వాడుకొని లోకంలో ఘనపర్చి, ఆయన మహిమ పొందుతారు. మీరలా ఉంటే తుదకు దేవునికే అడ్రసుగా మారగలరు. - వైకెయార్**

## సహజకవి ఎన్.జయకుమార్‌రావు కీర్తి కిరీటంలో మరో కలికితురాయి 'డి.డి.'



విశాఖవాసులకే గాక రాష్ట్రంలోను, విదేశాల్లోను అనేకులకు సుపరిచితులు డా. ఎన్. జయకుమార్ రావు. అమెరికా ముఖ్యకేంద్రంగా హైద్రాబాద్‌లోగల 'గుడ్‌న్యూస్ బైబిల్ ట్రైనింగ్' వారు గౌరవ డాక్టరేట్‌ను డా.ఎన్. జయకుమార్‌రావుకు ప్రధానం చేసారు. డా.ఎన్. జయకుమార్‌రావు క్రైస్తవులకెంతో ఆదరణగా ఉంటూ క్రైస్తవసాహిత్య అభివృద్ధికై అహర్నిశలు కృషిచేస్తున్నారు. అందుకు నిదర్శనమే మొన్న 10 వ నెలలో ఆయన జరిపిన 'రాష్ట్ర స్థాయి ఆంధ్రక్రైస్తవ కవి సమ్మేళనం- సన్మానం'. ఈ విషయం క్రైస్తవనాడు పాఠకులకు విధితమే. రాబోవు రోజుల్లో డా.ఎన్. జయకుమార్ రావు క్రైస్తవులకు, సాహిత్యానికి మరింత మెరుగైన సేవలందించాలని కోరుకున్న వారే ఎక్కువగా ఉన్నారు. అందుకు ఆయన ఆరోగ్యం సహకరించాలని, దేవుడు మరింతగా కృపను ఆయన యెడల చూపాలని ప్రార్థించువారెందరో



ఆయనకున్నారు. ఎందుకంటే ఆయన వయస్సేమో 76మరి! ఆయన కోసం, ఆయన ద్వారా జరిగే పరిచర్యల కోసం ప్రార్థించాల్సిన అవసరత అందరికీ ఉందన్న మాట ఎంతైనా నమ్మదగింది.. విలువైనదన్నదే అనేకుల క్రైస్తవుల భావన.

## ముద్దుబిడ్డ

(2వ పేజీ తరువాయి...)


సత్రములో వారికి చోటులేనందున 'పశువులతొట్టె'లో యేసును పరుండబెట్టినట్లు వ్రాయబడింది. యేసు తల్లిదండ్రులు యెరూషలేముకు వచ్చినపుడు ఆమె ప్రసవదినాలు నిండినాయి అని వ్రాయబడింది. తొలిచూలు 'కుమారుని కని' అని వ్రాయబడింది. యెరూషలేములో మాత్రం కన్నారని గ్రహించవచ్చు. ఏదైనా కొత్త ఊరికి వెళ్లినవారు సత్రంలో (లాడ్జిలో) దిగుట కద్దు. ఆనాటి సత్రాలు మనుష్యులకేగాక వారి వాహనాలైన పశువులకు కూడా చోటుండునట్లు నిర్మించబడేవని లేఖనాన్ని బట్టి గ్రహించాలి. ఆ విధంగా పశువులకు ఏర్పాటు చేయబడ్డ దగ్గర బిడ్డను పరుండబెట్టినట్లు లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. అందువల్ల **మన ప్రభువైన యేసుక్రీస్తు 'పశువులపాక'లో పుట్టలేదని, పరుండబెట్టుటకు పశువుల తొట్టెను యేసు తల్లిదండ్రులు వాడుకొన్నారని గ్రహించుట అవశ్యం.** ఆ తరువాత కొన్నాళ్లకు జ్ఞానులు శిశువును వెదకుతూ నక్షత్ర సహాయంతో ఇంటిలోనికి వచ్చి ప్రభువును ఘనపరిచినట్లు చూడగలం. వారర్పించిన కానుకలు చూస్తే 'బంగారము' గొప్పదనానికి రాజరికానికి గుర్తు. 'సాంబ్రాణి' ఆయన యాజకత్వానికి గుర్తు. 'బోళము' సర్వలోకుల పాప పరిహారానికై ఆయన చేయబోవు శిలువ మరణానికి, శ్రమలకు సాదృశ్యంగా కనబడుతుంది. పరలోకపు తండ్రియైన దేవుని ప్రణాళిక ఎంత కచ్చితత్వంతో ఉందో లేఖనాలను గ్రహిస్తుంటే తెలుస్తుంది. వివేచిస్తే అవి మన కన్నులకు ఆశ్చర్యం కలిగిస్తాయి. దేవుడు తన ప్రియ కుమారుని లోకానికి పంపుటలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో చూస్తేనే ఆశ్చర్యం అనిపిస్తుంది.

ప్రియులారా! దేవుడు యేసుని ఎలా లోకానికి పంపారో ఆలాగుననే మనల్ని కూడా అనేక జాగ్రత్తలతో లోకానికి పంపారని, పుట్టబోవు మన తరువాత తరంవారందరిని పంపుతున్నారని గ్రహించుకుందాం. ఎందుకంటే **'సర్వలోకం'లో గల వారందరును ఆయనకు 'ముద్దుబిడ్డలే'** సుమా! ఆయనకు ఏ పక్షపాతము లేదని లేఖనం సాక్ష్యమిస్తుంది.

రాజైన హేరోదు 'ముద్దుబిడ్డ'యైన యేసును చంపించవలెనని వెదకుతున్న కారణాన దేవుడు తన దూతచే తల్లిదండ్రులతో సహా యేసును ఐగుప్తునకు పంపి రక్షించెనని చదువుతున్నాం. జ్ఞానులు చెప్పినట్లు హేరోదు రాజుకు యేసు కనబడకపోయినందువల్ల రెండు సంవత్సరములకు లోపు పిల్లలెందర్నో చంపించాడు. యేసు అక్కడ లేకపోవుట దేవుని సంకల్పం. ప్రభువైన యేసుక్రీస్తు దేవుని సంరక్షణలో ఉంటూ ఆయన 'ముద్దుబిడ్డ'గా జీవించి బాల్యం నుండి యవ్వనం వరకు తన తండ్రియు, మన తండ్రియునైన పరలోకపు దేవుని ప్రతీ సంకల్పాన్ని మానవుల పట్ల సంపూర్ణంగా నెరవేర్చినట్లు గ్రహిస్తున్నాం. అందువలనే ఆయన లోకంలో అందరికంటే ఉన్నతుడై నేడు లోకాన అందరిచే శకపురుషునిగా గుర్తించబడుటయే గాక అత్యధికులచే పూజింపబడుతున్నారు.

మనం, మన పిల్లలు ఆ విధంగానే దైవచిత్తానుసారంగా లేఖనాలను ఘనపరుస్తూ జీవిస్తే మన కుటుంబాలు ఆశీర్వదింపబడతాయనుటలో ఎటువంటి సందేహము ఉండరాదు. ఎందుకంటే ఇదే వివరణ మొదటిలో లూకా సువార్త 2:32లో వ్రాయబడినట్లు పరలోకపు తండ్రిని బయల్పరచుటకు యేసుక్రీస్తు వచ్చారు. దేవుని గూర్చి అంతవరకు ఉన్న లోకస్తుల ఆలోచనకు భిన్నంగా బయల్పరచారు. ఆద్వితీయ దేవుని గూర్చి అయన 'ముద్దుబిడ్డ'గా, అద్వితీయ కుమారునిగా వచ్చిన మన ప్రభువైన యేసు బయల్పరచినట్లు వేరెవ్వరు దేవుని లోకానికి బయల్పరచకపోవుట విశేషం. ఇందును గూర్చి ఒక లేఖనం అనాడే వ్రాయబడింది.

★ **సత్యవంతుడైన వానిని** (దేవునిని) **ఎరుగవలెనని దేవుని కుమారుడు** (యేసుక్రీస్తు) **వచ్చి మనకు వివేకమను గ్రహించియున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము.**




బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

# బ్యారెన్ ఉమెన్ కొరకు ప్రత్యేక ప్రార్థన

<u>డిసెంబర్ 12, విజయనగరం</u> : సిస్టర్ ఆశాజాన్ ఆధ్వర్యంలో రెవ. జోసఫ్ ప్రకాశ్ బోధకునిగా బ్యారెన్ ఉమెన్ (బిడ్డలు లేని స్త్రీలు) సంతాన ప్రాప్తి కొరకై ప్రత్యేక ప్రార్థనలు చేసారు. విజయనగర పరిసర ప్రాంతాలనుండి సుమారు వందమంది దంపతులు పైగా హాజరయ్యారు. ప్రార్థనల్లో ఏకీభవించి ప్రార్థించారు. ఈ ప్రార్థనాకూటమికి అంతమంది దంపతులు స్పందించి హాజరవుతారని తాము ఊహించలేదని ప్రార్థించేందుకు వచ్చిన కొందరు కాపర్లు ఆశ్చర్యం వ్యక్తపర్చారు. సంఘమిత్ర ఆర్.ఎస్. జాన్ ప్రార్థనా కూటమిని ఏర్పాటు చేసి సహకరించారు. వచ్చే యేడాదిలోగా పాల్గొన్న వారందరికీ బిడ్డలు కలగాలన్న ఆసక్తితో దేవున్ని వేడామని చెప్పారు. ఆ విషయంలో పాల్గొన్నవారందరూ ఏకీభవించి ప్రార్థించామన్నారు. కాగల కార్యం దేవుని చేతిలోనే ఉందని, దేవుడే వారి గర్భాలు తెరిచి తన్ను తాను మహిమ పరచుకుంటారన్న నమ్మకం మాకుందని ఆర్గనైజింగ్ చేసిన సిస్టర్ ఆశాజాన్ మరియు పాల్గొన్న వారందరూ నమ్మకంతో చెప్పారు. జరిగే దేవుని కార్యాలు చూడాల్సిందే!


# 26 ఏండ్లగా జరుగుతున్న క్రీస్తుయేసు రక్షణ సువార్త మహా సభలు


సర్కిల్లో మరో ప్రసంగీకులు రెవ. డి.ఎస్.వి.ఎస్. కుమార్

ప్రసంగిస్తున్న పాస్టర్ పాల్ రాజు


సభలకు విచ్చేసి బ్రదర్ గొగినేని అబ్రహాముచే ప్రార్థన చేయించుకున్న

<u>డిసెంబర్ 13-17 నర్సీపట్నం</u> : స్థానిక తాళ్లపాలెం జంక్షన్‌లో గల 'అమలోద్భవి హోటల్' అధినేతలు బ్రదర్ గోగినేని అబ్రహాం మరియు వారి కుమారులైన బ్రదర్ గోగినేని బాబు, కృపా ప్రసాద్‌లు. వీరు గత 26 ఏండ్లగా 'క్రీస్తుయేసు రక్షణ సువార్త మహాసభలు' పేరిట ఆ ప్రాంతంలో యేసుక్రీస్తును ఘనంగా ప్రకటిస్తున్నారని తెలుస్తోంది. తాము కమ్మకులం నుండి క్రీస్తువారమైనామని, తమనెంతో ప్రేమించి అభివృద్ధి పరచిన క్రీస్తు కొరకు మేము చేయు ఎటువంటి కార్యమైనా ఆయన మాకు చేసిన దానికంటే చాలా చిన్నదేనన్న విషయాన్ని వారెంతో వినమ్రంగా చెప్తారు. క్రీస్తును అనేకమంది క్రైస్తవేతరులకు నిత్యం తమ హోటల్‌లోనున్న బైబిల్లో గల దేవుని వాక్యాల ద్వారా బయల్పరుస్తూనే ఉంటారు. విజయవాడవైనునుంచి విశాఖ జిల్లాలో ప్రవేశించిన మొదట్లోనే నర్సీపట్నం దరి తాళ్ళపాలెం జంక్షన్ హైవే ప్రక్కనే గల హోటల్ 'అమలోద్భవి' లో అడుగుపెట్టినవారికి దేవుని వాక్యాలు కన్పడి బలపరుస్తాయి. చూపరులను చదువరులను ఆ వాక్యాలు ఆలోచింపజేస్తాయి. అలాగే విశాఖ జిల్లా దాటుతుండగా చివర్లో గల తగరపువలన దరి రాజాపులోవలోను 'హోటల్ అమలోద్భవి' హైవే ప్రక్కనే ఉంది. అక్కడున్న వాక్యాలు అదే తీరున అందరిని ఆలోచింపజేస్తాయి. ఆదరణ కలిగిస్తాయి. విశాఖజిల్లాలో ప్రవేశించినప్పుడు, విశాఖ జిల్లా వీడి దాటిపోతున్నప్పుడు దేవుని వాక్యాలతో అలరారుతూ క్రీస్తుకు సాక్ష్యాలే 'అమలోద్భవి హోటళ్లు'. ఇలా మొదలు, చివర ఓ జిల్లాలో దేవునికి సాక్షులుగా ఓ కుటుంబాన్ని దేవుడేర్పరచుకొన్న విధానం చూస్తే ఆశ్చర్యం కలగకమానదెవరికైనా! అందుక్కారణం వారు క్రీస్తుతో తమ జీవితం మొదలైనప్పటినుంచి 'సువార్త సభలు' జరుపుతేనని వాక్యపండితులు చెబుతున్నారు. సువార్త చేయువారిని దేవుడెంతగా అభివృద్ధి పరచి సాక్షులుగా వాడుకొంటారో చెప్పుటకు బ్రదర్ గోగినేని అబ్రహాం (కృష్ణారావు), బాబు, కృపాప్రసాద్‌ల జీవితాలే నిదర్శనమంటూ సాక్ష్యమియ్యవచ్చునని ఆయా ప్రాంతక్రైస్తవులెందరో చెబుతుంటారు. రాబోవు రోజుల్లో బ్రదర్ గోగినేని అబ్రహాం, బాబు, కృపా ప్రసాద్ కుటుంబీకులు మరింతగా దేవుని కార్యాలు జరపాలని ఆయా ప్రాంత కాపర్లు, విశ్వాసులు ఆకాంక్షిస్తున్నారు. ఈ సభలకు ముఖ్య వక్తలుగా రెవ.డి.ఎస్.వి.ఎస్. కుమార్ (పలాస), పాస్టర్ పి. పాల్ రాజ్ (గుంటూరు) విచ్చేసి దేవుని వాక్యమందించారు. వారి ప్రసంగాలు రాబోవు క్రైస్తవనాడులో 'ఆర్టికల్స్'గా ఇవ్వబడతాయి. క్రైస్తవనాడు కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లోను గుర్తుచేసుకుంటారని ఆశిస్తున్నాం. ఈ కూటమిలో మరో ప్రసంగీకునిగా పాస్టర్ కె. సంజీవరావు ఐ.పి.సి. చిట్టివలస విచ్చేసారు.



# ముగింపు నుంచి... నూతన సంవత్సరారంభంలోకి!

క్రీ.శ. 2010లో జరిగిన పరిణామాలు మనల్ని ముందు వెనుకలకు నడపక తప్పదు. వెనకడుగులను మరచి ముమ్ముందుకు సాగుటే మన లక్ష్యం కావాలి. లోకమే క్షణక్షణానికి ముందు కెళ్తుంది. అట్టిలోకంలో మనం మరింత జాగరూకతతో మెలిగి దేవుని చిత్తంతో ప్రణాళికలేస్తూ ముందుకుసాగాలి. అట్టివారికే దేవుని సహకారముంటుంది. కాలం వెనక్కి వెళ్లదు. ఆ కాలంలోనే మనమున్నామని ఎల్లప్పుడు గుర్తెరుగుతుండాలి. గతించిన కాలంలో వెనకడుగు వేయుటకు దారి తీసిన సంఘటనలను లేక సంభవాలను వివేచిస్తూ సాగాలి. అపుడే ముందున్న కాలంలో గెలుపు తథ్యం. గెలిచే కొద్దీ జీవితంలో విలువలు పెరుగుతాయి. వాటిని నిలబెట్టుకొనుటకు నిరంతరం శ్రమించాలి. ఎవరైనా వ్రేలెత్తి చూపే స్థితి జీవితాల్లో ఉండకుండేట్లు జాగ్రత్తపడాలి. అందుకు క్రైస్తవులంగా మనకో మహాద్భాగ్యముంది. అదే దేవుని దివ్య జ్ఞాన గ్రంథమైన 'బైబిలు'. అట్టి బైబిలు చెబుతున్నదొకే మాట! **'నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుమని'** ముందుగా నిన్ను నీవు ప్రేమించుట నేర్చుకో. నీ జీవితం దైవ ప్రసాదితమని గుర్తించు. అట్టి రూపం, స్వరం ఈ లోకంలో మరెవ్వరికీ లేదని తెలుసుకో. అంత ప్రత్యేకంగా పుట్టించిన దేవుని నిత్యం మహిమపరచు. నీవీలోకాన్ని వీడిన వెంటనే ఆ రూపం... స్వరం మరెవ్వరూ చూడలేరు, వినలేరన్నది అతిప్రాముఖ్యంగా గమనించు. అట్టి రూపం, స్వరంతో దైవ ప్రసాదిత జీవితాన్ని కలిగున్నావని నీవెరిగిన వెంటనే నిన్ను నీవు ప్రేమించుకోగలవు. ఈ జీవితం విలువ అర్థమౌతుంది. అర్థవంతంగా లోకంలో జీవించుట అలవాటవుతుంది. అపుడే అర్థాంతరంగా జీవితాన్ని ముగించుకొవాలన్న దురాలోచన దూరమౌతుంది. కోరి చావును కోరుట జీవితాన్ని నిరర్థకం చేయుటేనన్నది సుళువుగా తెలిసేది 'నిన్ను నీవు ప్రేమించుకొన్నప్పుడే' సుమా! మరోసారి చెబుతున్నా 'నిన్ను నీవు ప్రేమించుట నేర్చుకో'. అపుడు తప్పక నీ పొరుగువానిని ప్రేమించుట అలవాటై ప్రేమించగలవు.. అది దైవాజ్ఞ. ఈ ప్రక్రియ నిరంతరం మన జీవితాల్లో కొనసాగాలి. సాటి సహోదరుని ప్రేమించలేని స్థితిలోగాని ఉన్నావేమో సరిచూచుకో... ఉంటే సరిచేసుకో. సహోదరున్నే ప్రేమింపలేని వారు పొరుగువానిని అసలే ప్రేమించలేరు. ఇట్టి వారిలో దేవుని ప్రేమ ఉండదు. వీరు ప్రేమకే 'సహోదరులు'. మీరు సహోదరులని క్రైస్తవులమైన మనల్ని సంభోదించిన యేసుక్రీస్తు వారి మాటల్ని గ్రహించండి... ఆచరణలో పెట్టండి. తద్వారానే లోకానికి మనమే యేసులా కన్పడగలం. అట్టి సాక్ష్యాన్నే దేవుడు మననుంచి కోరారు. పనికి మాలిన సాక్ష్యాలు ఎన్ని చెప్పుకుంటే ఏం లాభం? మనప్రభువైన యేసుక్రీస్తు వారికి సాక్షులుగా ఉండుటకై మన బ్రతుకు కడవరకూ శ్రమించాలి. అందుకు సులువుగా సహకరించేదే బైబిలు. దాన్ని ప్రతి నిత్యం చదవండి.. చదివించి గ్రహించండి.. ఆచరించండి.. అనేకులకు తెలియజేయండి! మనకు తన ఉద్దేశాలను తెలిపే బైబిలును భద్రపరచి సంకలనంజేసి ముద్రింపచేసి కోరేవారందరికీ చేరువయ్యేట్లు చేసిన దేవుని ప్రేమను గుర్తించండి. లోకం యెడల... మన యెడల కలిగిన ఆయన ప్రణాళికలను మన జీవితాల్లో నెరవేర్చాలన్నది ఎవరికి వారే ఎరగాలి. ఆ ప్రణాళికలను ఎరుగుతుంటే మన హృదయం వాటితో నిండుతుంది. హృదయం నిండిన వాటినే అనేకులతో మన నోరు మాట్లాడుతుంది. తద్వారానే మనందరి బ్రతుకులు పండుతాయి. ఆ ఫలాలు అందరికీ తేటగా కన్పడతాయి. ఈ లోకంలో మనం దైవచిత్తానుసారంగా ఫలించి పండితే... ఈ లోకయాత్రానంతరం మనం రాలేది పరలోకంలోనేనని తెలుసుకోనుటే క్రైస్తవ్యం. అది దేవుని చిత్తం. నెరవేర్చుట అందరికీ అవశ్యం. అట్టి అవశ్యాన్ని సంపూర్ణంగా తెలియజేసే బైబిలును ధ్యానించుట అవసరం. మన జీవితాలు ఆలాగుననే రాబోవు కాలంలో ఉండాలని ఆశిస్తూ.. నూతన సంవత్సరారంభంలోకి ప్రవేశింపజేస్తున్న 'దేవునికి స్తోత్రము' చెలిస్తూ.... **-బ్రదర్ వై. కనకరాజు**

# ఎ.ఎం.జి క్రిస్మస్





ప్రముఖ క్రైస్తవ సంస్థ ఎఎంజి. విశాఖ సీతమ్మధార పాత ఎఎంజి హాస్పటల్ ప్రాంగణంలో క్రిస్మస్ సందర్భంగా బోజనాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ, క్రైస్తవేతరులెందరో పాల్గొన్నారు. సంస్థాధినేత డా. అరుణ్‌కుమార్ కంటి మహంతి శ్రీమతి కెజియా మేడం కార్యక్రమాన్నంతా దగ్గరుండి పర్యవేక్షించుట క్రైస్తవనాడు కంటపడింది. దేవునికోసం ఎవరేం చేసినా క్రైస్తవనాడు కంటపడితే చాలు పాఠకులకు చేరిపోతుంది. అది ఎందర్నో పురిగొల్పి దేవుని కోసం మరింతగా కార్యాలు చేయుటకు పురిగొల్పుతుందన్నది క్రైస్తవనాడు పాఠకుల నమ్మకం. ఎఎంజి సంస్థ తరపున గత 40 ఏళ్లకు పైగా క్రిస్మస్‌నాడు ఇలాగే చేస్తారని శ్రీమతి కెజియా మేడం చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకులకు ఆదరణగానున్న సంస్థ ఎఎంజి అని అనేకమంది క్రైస్తవులు చెప్తుంటారు. ఆ సంస్థలో పనిచేస్తున్నవారు సంస్థ కోసం ప్రార్థిస్తుంటామని చెప్తుంటారు. ఎఎంజి సేవలు ఇంకెంతగా విస్తరిస్తాయో చూడాల్సిందే!

Rokkam Raju
SHARON SERVICES
REPUTED CHRISTIAN DESIGNERS & PRINTERS
HYDERABAD
CALL : 9247859435, 9705211609

**నూతన సంవత్సరంలోకి త్వరలో ప్రవేశిస్తున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'. డిసెంబర్ నెల వచ్చిందంటే చాలు! క్రైస్తవులు బిజీగా ఉంటారు. అందువల్ల డిసెంబరు క్రైస్తవనాడు పేపర్లను సమయాభావం వలన పాఠకులకు ఇలా అందిస్తున్నాం. గమనించి, ప్రార్థించి, సహకరిస్తారని ఎప్పటివలే ఆశిస్తున్నాం.**

# క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పి. బాలరాజు




__డిసెంబర్ 22, తగరపు వలస:__ స్థానిక లక్ష్మీపురంలో గల క్రైస్తవ మిషనరీ పాస్టర్ ఎం. మోహనరావు క్రిస్మస్ వేడుకలను తన స్కూల్ క్యాంపస్‌లో జరిపారు. ముఖ్యఅతిధిగా రాష్ట్రమంత్రి పి.బాలరాజు విచ్చేసారు. మిగతా అతిధులుగా మేయర్ పులుసు జనార్ధన రావు, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కార్పోరేటర్ వెంగళరావు, డిఐజి చంద్రమౌళి స్థానిక రాజకీయ నాయకులు వేదికనలంకరించారు. ముఖ్యప్రసంగీకునిగా విశాఖలోనున్న రెవ.డా. ఎం.ఎ.పాల్ ఆహ్వానించబడ్డారు. సమయం లేకుండుట వల్ల మినిస్టర్, తదితర నాయకులు మధ్యలో వెళ్లిపోయారు. దేవుని వాక్యాన్ని వారికందించాలన్న రెవ. డా. ఎం.ఎ. పాల్ ముఖ్యోద్దేశం నెరవేరలేదు. అందుకాయన కించిత్ బాధ పడినట్లు తెలుస్తోంది. ఆ సమయంలోనే వెళ్లిపోతున్న నాయకులకు పాస్టర్ ఎం. మోహనరావు క్రీస్తు గురించి కొన్ని మాటలు చెప్పగలుగుట ఒకింత ఊరటిచ్చింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ఫౌండేషన్ ఛైర్మన్ హోదాలో కులిడి సురేష్ బాబు పాల్గొన్నారు.



# విజయనగరం డి.సి.డబ్ల్యూ.ఎ. క్రిస్మస్ సెలబ్రేషన్స్









**డిసెంబర్ 16, విజయనగరం :** స్థానిక గురజాడ కళాభారతిలో విజయనగరం డిసిడబ్ల్యూఎ తరపున క్రిస్మస్ వేడుకలను 'సంఘమిత్ర' ఆర్.ఎస్. జాన్ జరిపించారు. సిమ్స్ చర్చి సంఘం ప్రతీ యేడాదీ ఈ విధంగా వేడుకలను జరుపుతుంది. ప్రముఖ రాజకీయ నాయకులను, సంఘనాయకులను ఈ వేడుకలో పాలుపంపులు చేయుట పరిపాటే! క్రిస్మస్ ఆనందాలను జిల్లా వాసులకు ప్రస్ఫుటపరచేట్లు ఈ వేడుకలు జరిగాయని స్థానిక కాపర్లు అంటున్నారు. ఇలా జరుపుటను బట్టి సిమ్స్ సంఘం నాయకులు, విశ్వాసులను అభినందించాల్సిందేనన్న మాటలే ఆ ప్రాంగణంలో వినిపించాయి. ఈ వేడుకలో సిమ్స్ సంఘ ప్రెసిడెంట్ మరియు కాపరిగా పనిచేయుచున్న రెవ. జోసఫ్ ప్రకాశ్ వాక్యమందించారు.

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

**దేవుడు మనకప్పగించిన పని సువార్త. అది నీవు చేస్తున్నావా? లేక నీవు ప్రార్థన చేస్తూ దేవునికే పనిని అప్పగిస్తున్నావా?**

**సువార్త అన్నది దేవుని పనిని మనం చేయుట. ప్రార్థన అన్నది దేవునికి మనం పనిని అప్పగించుట - వైకెయార్**

# డిసెంబర్ 25



**ఈ తేదీని ప్రపంచ వ్యాప్తంగానున్న క్రైస్తవులనేకులు క్రీస్తు పుట్టినరోజు క్రిస్మస్‌గా జరుపుట తెల్సిందే! కొన్ని విశేషాలు మీకోసం...**



- ❑ 1660 బ్రిటన్‌లో క్రిస్మస్ అధికారికంగా పండుగగా ప్రకటించబడింది.
- ❑ 1841లో మూడవ జార్జి భార్య ఛార్లెస్ రాణి, విండ్రల్ క్యాజిల్‌లో 'క్రిస్మస్ ట్రీ'ని ప్రతిష్ఠించింది.
- ❑ 1882 న్యూయార్క్‌లో 'క్రిస్మస్ ట్రీ'ని విద్యుత్ బల్బులతో అలంకరించారు.
- ❑ 1843లో క్రిస్మస్ శుభాకాంక్షలు గ్రీటింగ్ కార్డుల రూపంలో తొలిసారిగా పరిచయమయ్యాయి.
- ❑ 1881లో పిల్లలందరికీ బహుమతులు అందించే ఇంగ్లండులో ఫాదర్ నికోలస్ అమెరికాలో అందరికీ తెలిసిన 'శాంటాక్లజ్'గా రూపకల్పన జరిగింది.
- ❑ క్రీ.శ. 336లో రోమన్ రాజు కాన్‌స్టంటన్ డిసెంబర్ 25న క్రిస్మస్‌ను అధికరికంగా పండుగగా, ఆరోజు దేశమంతా సెలవు దినంగా ప్రకటించారు.




### ఇదే రోజున జరిగిన మరికొన్ని...

- ❑ 1642లో సర్ ఐజక్ న్యూటన్ జయంతి
- ❑ మదన్ మోహన్ మాలవ్యా జయంతి
- ❑ మహమ్మద్ అలీ జిన్నా జయంతి
- ❑ మాజీ ప్రధాని వాజ్‌పేయి పుట్టిన రోజు
- ❑ రాజాజీ వర్ధంతి
- ❑ మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్ వర్ధంతి

వెబ్‌సైట్ కేవలం
రూ. 2000/-
నుంచి
ఫోన్: 8019526692

## విశాఖ కల్వరి బాప్టిస్ట్ చర్చి జ్ఞానాపురం ప్రార్థన శిభిరము ఆధ్వర్యంలో

# క్రిస్మస్ ఉత్సవము



ప్రసంగిస్తున్న రెవ. ప్రవీణ్ చంద్ సర్కిల్‌లో బ్రదర్ దేవరాజులు

**డిసెంబర్ 10, విశాఖ :** విశాఖ కల్వరి బాప్టిస్ట్ చర్చికి జ్ఞానాపురంలో ఓ ప్రార్థనాశిభిరముంది. ఆ శిభిరము ద్వారా ఆ ప్రాంతంలో క్రిస్మస్ వేడుకను జరిపారు. కల్వరి చర్చి – సంఘనాయకుల్లో ఒకరైన బ్రదర్ దేవరాజులు కార్యక్రమాన్నంతా పర్యవేక్షించారు. అన్నీ తానై జరిపించుటను బట్టి బ్రదర్ దేవరాజులును విశ్వాసులు అభినందిచారు. కర్వరి చర్చి కాపరి రెవ. ప్రవీణ్‌చంద్ వ్యాకమందించారు. తదనంతరం కొందరికి చీరలు ఇచ్చారు. మరికొందరికి మెమెంటోల మాదిరిగా గిఫ్ట్‌ప్లేట్స్‌ని ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన వారిలో మన క్రైస్తవనాడు ఎడిటర్ వై. కనకరాజు ఉన్నారు. బ్రదర్ దేవరాజులు చూపే ప్రేమ ఆప్యాయాభిమానాలు ఎంతైనా గుర్తుంచుకోదగినవని ఎడిటర్ అభిప్రాయపడ్డారు. అందువల్లే తాను తన భార్యతో సహా ఈ కార్యక్రమానికి హాజరైనట్లు చెప్పారు. బ్రదర్ దేవరాజులు క్రీస్తు కొరకు మరింత ముందుకెళ్తూ అనేక కార్యక్రమాలు జరిపించాలని ఎడిటర్ దంపతులు ఆకాంక్షించారు. ఎడిటర్ వై. కనకరాజు చెప్తూ తన భార్యను 'మా అమ్మలు' అని పిలుస్తూ బ్రదర్ దేవరాజులు చూపే ప్రేమను మరువజాలనన్నారు.



# మానవ జ్ఞానానికి అందని దేవుని సృష్టి!

'విశ్వావిర్భావం నుంచి జీవారంభం' వరకు అంటే ఈ ప్రకృతి పుట్టింది మొదలు మనిషి పుట్టుక విధానం వరకు శాస్త్రవేత్తలు ఎన్నో పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. భూమి తనచుట్టూ తాను తిరుగుట వల్ల 'ఒక రోజని', చంద్రుడు భూమిచుట్టూ తిరిగేందుకు 'నెల'ని, భూమి సూర్యునిచుట్టూ తిరిగే సమయాన్ని 'సంవత్సరంగా' లెక్కించి చెప్పారు. అంతేకాకుండా వినీలాకాశంలో ఎన్నో కోట్ల నక్షత్రాలు తిరుగుతూ ఉన్నాయని, అంతరిక్షంలో మనమూహించని ఎన్నో పరిణామాలు జరుగుతున్నాయని ఎప్పటికప్పుడు పరిశోధించి తెలుసుకుంటున్నారు. ఈ విశ్వం గురించి, ఈ విశ్వ ఆవిర్భావం గురించి మానవుని తపన యుగాలనాటిది. కేవలం ఈ విశ్వం గురించి కాకుండా భూమి అందున్న అనేక రకాల జీవాలను గూర్చి, అలాగే సముద్రాలు, అందు మనుగడ సాగిస్తున్న సకల జలచరాల్లో గల జాతులను గూర్చి అనేక ఆసక్తికరమైన విషయాలను కనిపెట్టారు.. ఇంకా కనిపెడుతున్నారు. చివరకి మనిషిని గురించి, మనిషి అవయవాల నిర్మాణం గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించి ఎక్కువశాతం సఫలీకృతులయ్యారు. మరింత ఎరిగేందుకు శాస్త్రవేత్తలు అహర్నిశలు శ్రమిస్తున్నారు. వీటన్నింటిని గురించి ఈ రోజు మనం మన పాఠ్యపుస్తకాలైన జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం, మానవ శాస్త్రం మొదలగువాటిలో చదివి తెలుసు కోగలుతున్నాం. సువిశాల విశ్వంలో ఓ భాగమైన ప్రకృతి నుంచి పుట్టినవే పైన తెలిపిన శాస్త్రాలన్నీ!

ఇలా వేలాది మంది శాస్త్రవేత్తలు, లక్షలకోట్ల రూపాయల వ్యయంతో ఎన్నో సంవత్సరాల తరబడి పరిశోధనలు ఈ ప్రకృతిపై చేస్తూనే ఉన్నారు. అలాంటి పరిశోధనలలో రెండింటిని ఉదాహరణలుగా మీ ముందుంచదలిచాను.

<u>ఒకటవదిగా</u> : ఈ విశ్వావిర్భావం ఎలా జరిగిందో తెలుసుకోవడానికి చేసిన ప్రయోగమే "బిగ్‌బ్యాంగ్" థియరీ. ఈ ప్రయోగం కొరకు 10,000 మంది శాస్త్రవేత్తలు, 40 వేల కోట్ల రూపాయలతో విశ్వావిర్భావం ఎలా జరిగిందన్న విషయాలను తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నారు.

<u>రెండవదిగా</u> : 80 దేశాలకు చెందిన 2700 మంది శాస్త్రవేత్తల శ్రమ, పదేళ్ళ కాల వ్యవధి, సుమారు 65 కోట్ల డాలర్ల ఖర్చుతో ఏం కనిపెట్టారో చూస్తే సముద్రాలన్నీ గాలించి అందులో ఏకంగా 2,01,206 జాతుల జలచరాలు ఉన్నాయని లెక్కించారు.

ఇలా ఎంతో శ్రమతో, ఎన్నో కోట్ల వ్యయంతో విశ్వం పుట్టుక మొదలుకొని, జీవి పుట్టుక వరకు ఎన్నో పరిశోధించి, పరిశీలించి మన ఉహకందని విషయాలను చెప్పగలుగుతున్నదీ మనిషే! విశ్వంలో గల ఖగోళ వస్తువులను, ప్రకృతిని అందుగల జీవరాజులను ఎందుకు, ఎవరు, ఎలా సృష్టించారు? అన్నది తెలుసుకొనుట మనుష్యులకు అనేక రకాలుగా మేలు చేస్తుందన్నది విస్మరించారు. మనుష్యుల్లో సుఖశాంతులతో కూడిన జీవితాలకు ఆలంభనమైయ్యే ఆ నిఘూడ సంగతులను మాత్రం పరిశీలించే అవసరం ఆధ్యాత్మిక వాదుల్లో తప్ప వెరొకరిలో కానరాకుండుట కడుశోచనీయం.

మనిషి అప్పటికే ఎవరో సృష్టించిన వాటిని తెలుసుకోవటానికి ముందుకు వెళుతున్నాడే కాని, వాటిని ఎవరు సృష్టించారో, ఆ సృష్టికర్త ఎవరో అన్న విషయాలు ఆలోచించడంలో వెనుకబడిపోయారు. వాళ్ళు పరిశీలించకుండా ప్రక్కనపెట్టిన విషయాన్ని మనం పరిశీలించి ముందుకు వెళదాం. అందుకు సమస్తాన్ని గూర్చి సంపూర్ణ వివరణిచ్చే బైబిలు గ్రంథాన్ని పరిశోధిస్తూ ధ్యానిద్దాం! ఈ విశ్వం, అందున్న ప్రకృతి ఎలా సృష్టించబడ్డాయని ఎవరినైనా ప్రశ్నిస్తే – ప్రకృతి దానికదే పుట్టిందనొకరు, ప్రకృతి సృష్టి వెనుక మహా ఆకర్షణ శక్తి ఉందని మరొకరు, 1500కోట్ల సంవత్సరాల క్రితం మహావిస్ఫోటనం కలిగి, గొప్ప శక్తి ఉద్భవించి దాని వలన ఈ విశ్వం కలిగిందని శాస్త్రవేత్తలు చెప్తారు. ఇలా ఎన్నో రకాల సమాధానాలు వస్తుంటాయి.

వాస్తవానికి ఈ మహా విశ్వం ఎలా ఆవిర్భవించిందన్న ప్రశ్నకు సమాధానం తెలుసుకునేముందు ఒక చిన్న ప్రశ్న – ఒక బండి నడపాలంటే దాన్ని నడిపే వ్యక్తి కావాలంటారా? అక్కర్లేదంటారా? కచ్చితంగా కావాలి. ఒక బండి నడుస్తుందంటే దాని నడిపే వ్యక్తి ఒకరున్నారని అర్థమవుతుంది. అదే విధంగా ఈ సువిశాలమైన విశ్వంకూడా నడుస్తుందంటే దాన్ని నడిపించే వ్యక్తి కూడా ఒకరున్నారని సులువుగా గ్రహించగలం. అంత గొప్ప వ్యక్తి, ఆయనకున్న శక్తి తెలుసుకోవలసిన అవసరం మనకు లేదాంటే కచ్చితంగా ఉందన్నదే ఆధ్యాత్మిక వాదుల వాదన.

**ఆదికాండం 1:1 : ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.**

**యెషయా 42:5 : ఆకాశములను సృజించి వాటిని విశాలపరచి భూమిని అందులో పుట్టిన సమస్తమును పరచి దానిమీదనున్న జనులకు ప్రాణమును దానిలో నడుచు వారికి జీవాత్మను ఇచ్చుచున్న దేవుడైన యెహోవా...**

**కీర్తనలు 136:5 : తన జ్ఞానముచేత ఆయన ఆకాశమును కలుగజేసెను.**

**హెబ్రి 11:3 : ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు...**

పై లేఖనాలను చూచినట్లయితే ఈ భూమిని, ఆకాశమును అందులో పుట్టిన సమస్తమును కలుగజేసింది దేవుడేనన్నది ఆధ్యాత్మికుల ప్రగాఢ విశ్వాసం. ఆ దేవుడే సర్వలోకులకు తండ్రియని ఆయన కుమారుడైన యేసుక్రీస్తు బయల్పరచారు. అందునుబట్టి దేవుని మనం తండ్రిగా పిలుస్తున్నాం. తద్వారా ఆయనకు బిడ్డలంగా ఈలోకంలో బ్రతుకుతున్నాం. ఆహా! మనల్ని బిడ్డలుగా పుట్టించి పోషిస్తున్న దేవుడెంత మంచివాడు.ఆ దేవాది దేవుడే విశ్వాన్ని ప్రకృతిని అందున్న జీవులను ఇలా ప్రతీదాన్నీ దేవుడు తన జ్ఞానం వలన సృష్టించారని మనం ఎరుగుతున్నాం. దేవుని నోట నుండి వచ్చిన ప్రతి మాట వలన ఈ ప్రకృతిలో అణువణువు పుట్టిందని లోకానికి చెబుతుంది బైబిలు. మనిషి దేవున్ని, దేవుని మాటలను ప్రక్కన పెట్టేశాడు. అందుక్కారణం దేవుని జ్ఞానాన్ని ఎరిగిన మనం ఆ జ్ఞానాన్ని అనేకులకు తెలియపరచకపోవుట నేమో! ఆలోచించండి. ఒక రైతు దుక్కిదున్ని విత్తనాలు వేస్తాడు, నీరు పోస్తాడు అంతే! కాని వాటిని మొలిపించి మన నోటికి ఆహారంగా అందిస్తున్నది మన పరమ తండ్రియగు దేవాది దేవుడే సుమా!


**హెబ్రి 6:7 ఎట్లనగా, భూమి తన మీద తరచుగా కురుయు వర్షమును త్రాగి ఎవరికొరకు వ్యవసాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును**

దేవుని మాటవలన భూమి మనుష్యులకు ఆహారానికి అవసరమయ్యే అన్నింటిని ఇస్తుందన్న పైమాట దేవునికి మనపై గల ప్రేమను తెలుపుతుంది. తద్వారా ప్రకృతిలో ఓ భాగమైన భూమి ఆయన ఆజ్ఞలను అతిక్రమించక శిరసావహిస్తుందని గ్రహించగలం. భూమే కాదు గాని సమస్త విశ్వం ఆయన ఆజ్ఞను అతిక్రమించుటలేదని బైబిల్లో మరికొన్ని చోట్ల చదువగలం. దేవుని వలన భూమి మనకోసం పైరులనే గాక పండ్లు, కూరగాయలు, జంతువుల వలన మాంసం, చేపలు మొదలగు వాటినెన్నో ఆహార వస్తువులుగా ఇస్తూనే ఉంది. ఇవన్నీ మనకవసరమని మనం అడుగక మునుపే ఇస్తున్న దేవునికి మనపై ఉన్న ప్రేమను ఆలోచిస్తే...

**మత్తయి 6:8 : మీరు మీ తండ్రిని (దేవున్ని) అడుగక మునుపే మీకు అక్కరగా ఉన్నవేవో ఆయనకు తెలియును.**

ఆహా! దేవునికి మనపై ఉన్న ప్రేమెంత గొప్పది. అందుకు **'దేవునికి స్తోత్రము'**.

(వచ్చే సంచికలో..)


బ్రదర్ ఎ.ప్రేమ్ కుమార్, శివలక్ష్మి, స్వర్ణరాజ్‌పాల్

## డిసెంబర్ ప్రాముఖ్యత.. నాడు!

**డిసెంబర్ 10**

➤ క్రీ.శ. 1896లో నోబెల్ బహుమతి సృష్టికర్త సర్ అల్‌ఫ్రెడ్ నోబెల్ మరణం. సరిగ్గా ఐదేళ్ల తర్వాత 1901లో ఇదే తేదీన పురస్కారాలను ప్రదానం చేశారు. అప్పటి నుంచి ఏటా డిసెంబర్ పదిన ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాల్లో విశిష్ట కృషి చేస్తున్న వారిని నోబెల్‌తో గౌరవిస్తున్నారు.

➤ క్రీ.శ. 1955లో కృష్ణానదిపై నాగార్జున సాగర్ నిర్మాణానికి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు.

**డిసెంబర్ 12**

➤ క్రీ.శ.1941లో రెండో ప్రపంచ యుద్ధం – హంగరీ, రొమేనియా అమెరికాపైనా... భారతదేశం (అప్పటికి మన దేశాన్ని పాలిస్తున్న బ్రిటన్) జపాన్‌పైనా యుద్ధం ప్రకటించాయి.

➤ క్రీ.శ. 1963లో బ్రిటన్ పాలన నుంచి కెన్యా స్వాతంత్ర్యం పొందింది.

**డిసెంబర్ 13**

➤ క్రీ.శ. 1642లో డచ్ నావికుడు అబెల్ టాస్మాన్ న్యూజిలాండును కనుగొన్నాడు.

➤ క్రీ.శ. 2001లో భారత పార్లమెంటుపై తీవ్రవాదుల ఆత్మాహుతి దాడి. భద్రతాదళాలు అప్రమత్తంగా వ్యవహరించి జరిపిన కాల్పుల్లో తీవ్రవాదులందరూ మరణించారు. దాడిజరిగిన సమయంలో సభలో 100 మందికి పైగా సభ్యులున్నారు.

**డిసెంబర్ 14**

➤ క్రీ.శ.1656లో మొట్టమొటిసారి పారిస్‌లో కృత్రిమ ముత్యాలను తయారుచేశారు.

➤ క్రీ.శ.1962లలో మోనాలిసా పెయింటింగ్‌ను 100 మినియన్ డాలర్లకు బీమా చేశారు. చరిత్రలో మరే పెయింటింగ్‌నూ ఇంత పెద్ద మొత్తానికి బీమా చేయలేదు.

**డిసెంబర్ 15**

➤ క్రీ.శ. 37లో రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించుకుంటూ కూచున్నాడనే అపప్రథను మూటగట్టుకున్న నీరో చక్రవర్తి జననం.(అప్పటికి ఫిడేలు అనే వాయిద్యమే తయారవ్వలేదని ఎందరికి తెలుసు?)

➤ క్రీ.శ. 1952 ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం 56 రోజుల నిరాహార దీక్ష కొనసాగించిన అమరజీవి పొట్టి శ్రీరాములు కన్నుమూశారు.

## రక్షణ టివి ఆధ్వర్యంలో
# గ్రాండ్ వైజాగ్ క్రిస్మస్

❑ యవ్వనస్థులైన యువతీయువకులతో వేదికపై డాన్సులొద్దు : తాటికొండ




<u>డిసెంబర్ 20, విశాఖ :</u> బ్రదర్ సామ్యూల్ తాటికొండ పర్యవేక్షణలో రక్షణ టివి ఆధ్వర్యంలో విశాఖ గ్రాండ్ క్రిస్మస్ స్థానిక గురజాడలో జరిగింది. వేదికపైకి పెద్దలనుకున్న వారినెవరినీ ఆహ్వానించకపోవుట కార్యక్రమ ప్రత్యేకతగా ఎందరో భావించారు. దేవునికే మహిమ కలగాలన్నది బ్రదర్ సామ్యూల్ తాటికొండ అభిప్రాయమట! అందువల్లే వేదికపై ఎవర్నీ కూర్చోబెట్టలేదు. యాంకర్‌గా రక్షణ టివిలో పనిచేస్తున్న ఏంజిల్ ఆత్మాని వ్యవహరించారు. రెవ.డా. సువార్తరాజు ఈమెకు మావయ్య అవుతారని ఆమె తెలిపింది. యాంకరింగ్‌లో మధ్యమధ్యన 'మీకు నేను నచ్చానా?' అని ప్రశ్నిస్తూ విశాఖవాసులను అడుగుటను అనేకులు తప్పుపట్టారు. కార్యక్రమంలో యేసు హెచ్చించబడాలి. ఆయనను గూర్చి చెప్పబడింది అందరికీ నచ్చాలి. నచ్చేవిధంగానే చెప్పాలి. అందుకు బైబిలుంది. మనుష్యులు ఎవరు ఎవరికైనా నచ్చాల్సిన అవసరముంటుందా? అని కొందరు కాపర్లు ప్రశ్నించారు. అందరూ అందరికీ నచ్చవచ్చు నచ్చకపోవచ్చు. అయినా ఈమె మనకెందుకు నచ్చాలి? ఇలాంటి చర్చలెన్నో జరిగాయి. ఇది సినిమా, టివిలకు సంబంధించిన కార్యక్రమం కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ నైట్ అసలేకాదన్నది గమనార్హం. శ్రీదేవి మీడియా విజన్ రాజు రక్షణ వారి ఆహ్వానాన్ని మన్నించి వచ్చారు. అందుకాయనకు సన్మానం చేసారు. సన్మానం చేసినవారిలో రెవ.డా.ఎం.ఎ.పాల్, సీనియాక్టర్ రాజా ఉన్నారు. ప్రసంగీకునిగా సాక్షి పేపరులో క్రీస్తును గురించి



రాసే ప్రభుకిరణ్ వచ్చారు. ఈయనే గాక రెవ.డా. సువార్తరాజు, సాక్ష్యం చెప్పేందుకొచ్చిన సినిమా యాక్టర్ రాజాలు కూడా వాక్యమే అందించారని చెప్పేందుకు ఈ క్రిస్మస్ ఉపయోగపడింది. మరిన్ని వివరాలు.. రక్షణ టివి అధినేత జక్కుల బెన్‌హర్ కొద్ది సాక్ష్యం తదుపరి సంచికల్లో ఇవ్వగలం.

## యలమంచిలి సెంటినరీ ఆంధ్రాబాప్టిస్ట్ చర్చి

❑ యూత్ మీటింగ్ ❑ 9వ వార్షికోత్సవ వేడుక ❑ క్రిస్మస్ ఆరాధన




<u>యూత్‌మీటింగ్ డిసెంబర్ 17 :</u> సంఘంలో యూత్ యావత్తు ఐక్యంగా జరుపుకున్న 'యూత్ మీటింగ్' యువతను బలపర్చేదిగా ఉంది. ప్రతీ యేడాది యలమంచిలి 'సెంటినరీ ఆంధ్రా బాప్టిస్ట్' యూత్ స్థానిక యువతను కలుపుకొంటూ సెమినార్లు జరుపుటకద్దు. ఈ విషయంలో పరిసర ప్రాంత క్రైస్తవ సంఘాలు తమ సంతోషాన్ని వ్యక్తపరచాయి. యువతే రాబోయే కాలంలో ప్రభువుకై బహుఘనంగా సేవచేసే వారని సంఘపెద్దలు, నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యువత దేవుని వాక్యంలోను సేవాపరిచర్యల్లోను బలపడితే సువార్త ఎంతో ముందుకెళ్తుందన్నారు. అందుకు పునాదులు యుక్త వయస్సులోనే పడుట వారికి, సంఘాలకు మేలు. ఈ విషయంలో యలమంచిలి చర్చి వారూ ముందుండుట ఎంతైనా అభినందించదగినదేనని అనేకులు అభిప్రాయపడ్డారు.

<u>9వ వార్షికోత్స వేడుక, డిసెంబర్ 22 :</u> 9వ వార్షికోత్సవ వేడుకలను ఆంధ్రాసెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఘనంగా జరుపుకుంది. సంఘనాయకులు మరియు సిబిసియన్‌సి నాయకులైన బ్రదర్ టిడియస్ కుమార్ ప్రభృతులు ఈ వేడుకను అత్యంత వైభవంగా జరిపారని స్థానికులన్నారు. కార్యక్రమానంతరం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేసారు. సంఘకాపరి రెవ. ఇశ్రాయేలు రాజు, సంఘ పెద్దలు, సంఘ యువత, విశ్వాసులు సంతోషానందాలను వ్యక్త పరచారు.




<u>క్రిస్మస్ ఆరాధన, డిసెంబర్ 25 :</u> క్రిస్మస్ ఆరాధనను సంఘం ఘనంగా జరుపుకుంది. క్రీస్తును గూర్చిన సంగతులు మరోసారి సంఘస్థులు విన్నారు. ప్రతియేటా ఇది మాకు వరిపాటేనని విశ్వాసులు సంతోషంగా చెప్పారు. అందుకు మమ్మల్ని నడిపే నాయకుల తోడ్పాటే మాకెంతో బలమనీ అన్నారు. సంతోషంతో నూతన సంవత్సరంలో ప్రవేశిస్తామన్నారు. అది మాకు ప్రభువిచ్చిన కృపని తమ ఆనందాన్ని వ్యక్తపర్చారు.



CBCNC సిబిసిఎన్‌సి ఐక్య JANUARY 2011

మహాసభలు

ప్రార్థించండి! విజయనగరం పాల్గొనండి!!

స్థలం
ఎస్.ఎమ్.బి. చర్చ్
ఎస్.బి.ఐ. ప్రక్కన



కన్వీనర్
'సంఘమిత్ర'
ఆర్.ఎస్.జాన్

తేదీలు
14,15,16
జనవరి 2011

## మరనాత విశ్వాస సమాజం

# క్రిస్మస్ వేడుక




<u>డిసెంబర్ 21, విశాఖ :</u> స్థానిక గురజాడలో క్రైస్తవబోధకులు గుళ్ళపల్లి మోజెస్ చౌధరి క్రిస్మస్ వేడుకలో ప్రసంగించారు. వేడుక ఏర్పాట్లను సిరిపురపు సాయిరాం పర్యవేక్షించారు. ఈయన శైలస్ ప్రకాష్‌గా క్రైస్తవులకు పరిచయస్తులేనన్నది క్రైస్తవనాడు పాఠకులకు తెలిసిందే. పాటలతో ఆలరించేందుకు విజయవాడ మరనాత విశ్వాస సమాజాన్ని చూస్తున్న రెవ.విశ్వప్రసాద్ వచ్చారు. వీరిద్దరూ ప్రసంగానికి వచ్చిన క్రైస్తవ బోధకులు గుళ్ళపల్లి మోజెస్ చౌధరి వారి అల్లుళ్లే అని తెలుస్తోంది. కార్యక్రమానికి విశాఖవాసులు పెద్దగా స్పందన చూపలేదు. అందువల్లే హాజరు తక్కువైంది. అంతకు ముందు రోజే జరిగిన క్రిస్మస్ వేడుకకు జనులు ఇంతకన్నా బాగానే వచ్చారు. అందుక్కారణం కేవలం సినిమా యాక్టర్ రాజానే అని చెప్పొచ్చు. క్రైస్తవుల్లో సినిమా యాక్టర్ సాక్ష్యానికే అధిక ప్రాధాన్యత పెరుగుతుందన్న భావన దీన్ని బట్టి బయల్పడింది. వాక్యానికే ప్రథమ స్థానమివ్వాలి. అట్టివారే దేవునికిష్టులు. ఈ రోజున్న సాక్ష్యులు రేపుండకపోవచ్చు. కాని వాక్యం ఎల్లవేళలా నిలుచి ఉంటుంది. క్రైస్తవులందరూ ఇది గమనించాలని క్రైస్తవనాడు కోరుతుంది. వర్తమానికులు గుళ్లపల్లి మోజెస్ చౌధరి క్రీస్తు జననంలో మరియ యోసేపు జీవితాల్లో ఎంతటి బాధ, నిందలు దాగున్నాయో స్పష్టీకరించారు.



తద్వారా వారెంతగా దేవుని కోసం వాటిని భరించారో కళ్లకు కట్టినట్లు వివరించారు. క్రిస్మస్ దినాల్లో మరియ, యోసేపుల జీవితాలను తలంచుకున్న వారెందరని ప్రశ్నించారు. ఇది అందరూ ఆలోచించ దగినదన్నది కొందరు కాపర్ల మాటల్లో విన్పడింది. చూడాలి మరి రాబోవు రోజులెలా ఉంటాయో! క్రైస్తవులు క్రీస్తునెంతా ఘనపరుస్తారో!!

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — పేదలను ప్రేమించు

నేను చూశాను ఆకలితో అల్లాడి మర్రిచెట్టు క్రింద మరణించిన ముసలివాణ్ణి. వంతెన క్రింద నిండు చులాలు ప్రసవించిన ప్రాణం కోల్పోయిన దృశ్యాన్ని, తల్లి లేక తండ్రి లేక ఏడుస్తూ ఏడుస్తూ ముంజేతుల కల్లు తుడుచుకుంటూ మురికి కాలవ ప్రక్కన నిద్రించిన మూడేళ్ల పసి బాలున్ని, క్షయగ్రస్త భార్య ఇక బ్రతకదని డాక్టర్లు చెప్పినప్పుడు వణికిపోయిన అశక్త చిన్న ఉద్యోగిని, నేను చూశాను. మూర్తీభవించిన దైన్యాన్ని, హైన్యాన్ని శవాకార వికారుల్ని. ఈ భాదామయ గాదల్ని వినేదెవరు, పేదల క్షుదార్తి తీర్చేదెవరు. ఇలా చదువుకుటూ పోతే వెంటనే గుర్తుకువచ్చేది, గుర్త రావల్సింది క్రొత్త నిభందనలోని (బైబిల్లో భాగం) వాక్యాలు: "దయగలవారికి దేవుడు దయ దొరుకుతుంది," "నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో ఇతరులను, పేదవారిని, అలా ప్రేమించు". "అనాదల్ని వితంతువులను కష్టాలలో ఆదుకో." మానవ కళ్యాణం కోసం శిలువపై ప్రాణాలర్పించిన యేసు జీవిత చరిత్రకూడా ఉంటే ఆ క్రొత్త నిబంధన కోసం వ్రాయండి (564 పేజీలు) ఉచితంగా పంపిస్తాం.

— ఇదీ అడ్రసు —

**నిరీక్షణ**

పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!









*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*